## ఎస్సారెస్పీకి వరద

- ఈ సీజన్‌లో తొలిసారి 20 వేల క్యూసెక్కులకు పైగా ఇన్‌ఫ్లో రాక

**నవతెలంగాణ-నిజామాబాద్ డెస్క్**

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు ఉత్తర తెలంగాణ వరప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరదనీరు వచ్చి చేరుతోంది. వర్షాకాలం సీజన్ ప్రారంభమైన తర్వాత తొలిసారి గురు, శుక్రవారాల్లో పెద్దమొత్తంలో వరద నీరు వచ్చి చేరడం గమనార్హం. గురువారం రాత్రి 25 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగగా, శుక్రవారం ఉదయం 6 గంటల సమయంలో 20 వేలు, మధ్యాహ్నం మూడు గంటల సమయంలో 17 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతున్నట్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 1091 అడుగులు (80.5 టీఎంసీలు) కాగా ప్రస్తుతం 1065 అడుగుల(16.824 టీఎంసీల) నీరు నిల్వ ఉంది. గతేడాది ఇదే సమయానికి 1071.60 అడుగుల(26.112 టీఎంసీల) నీరు నిల్వ ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఎస్సారెస్పీకి వరదనీరు వచ్చి చేరుతుండటంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కలెక్టరేట్‌లో ప్రజాపాలన సేవా కేంద్రం

**నవతెలంగాణ-నిజామాబాద్**

ప్రజల సౌకర్యార్థం నిజామాబాద్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం పరిశీలించారు. ఇప్పటికే మున్సిపల్ పట్టణాలతో పాటు, అన్ని మండల కేంద్రాలలోని ఎంపీడీఓ కార్యాలయాలలో ప్రజా పాలన సేవా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలలోని వంట గ్యాస్ సిలిండర్ రాయితీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తదితర పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కలెక్టరేట్లోని సేవా కేంద్రం ప్రభుత్వ కార్యాలయాల పని దినాలలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. డేటా సవరణ కోసం వచ్చే దరఖాస్తుదారులు తమ వెంట రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్, ఎల్.పీ.జీ కస్టమర్ ఐడి, మొబైల్ నెంబర్ తీసుకురావాలని సూచించారు.

# పనితీరులో మార్పు కనిపించాలి

- అంకితభావంతో పనిచేయాలి
- విద్య, వైద్య రంగాల అధికారులతో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- మోర్తాడ్ సీ.హెచ్.సీ, గాండ్లపేట్ పాఠశాల తనిఖీ

**నవతెలంగాణ-మోర్తాడ్**

విద్య, వైద్య రంగాల పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించేలా సంబంధిత అధికారులు, సిబ్బంది అందరూ అంకిత భావంతో పని చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. శుక్రవారం ఆయన మోర్తాడ్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను, గాండ్లపేట్ లోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. సీ.హెచ్.సీ లోని లేబొరేటరీ రూమ్, ఆపరేషన్ థియేటర్, ఇన్ పేషంట్ వార్డ్, ఆక్సిజన్ ప్లాంట్, లేబర్ రూమ్, మెటర్నిటీ వార్డు, రోగులు, వారి సహాయకులకు భోజనం తయారు చేస్తున్న కిచెన్ రూమ్, వ్యాక్సినేషన్ గది తదితర వాటిని పరిశీలించారు. 30 పడకల సామర్థ్యం కలిగిన ఈ ఆసుపత్రిలో ప్రతిరోజూ ఎంతమంది రోగులు సందర్శిస్తారు, ఎంతమంది ఇన్ పేషంట్లుగా చేరుతున్నారు, సరిపడా వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారా? తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాము కాటుకు గురైన వారికి స్థానికంగా చికిత్స అందిస్తున్నారా అని ఆరా తీశారు. సీ.హెచ్.సీలోనే కాన్పులు జరుగుతున్నాయా అని ప్రశ్నించగా, సాధారణ కాన్పులను స్థానికంగా నిర్వహిస్తున్నామని, సిజీరియన్ చేయాల్సిన కేసులను ఆర్మూర్ ఏరియా ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నామని మెడికల్ ఆఫీసర్ సమాధానం ఇచ్చారు. పాముకాటుకు గురైన వారికి కూడా ప్రాథమిక వైద్యం అందుబాటులో ఉందని, సరిపడా మందులను సిద్ధంగా ఉంచుకున్నామని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువ ఆస్కారం ఉంటుందని, అవసరమైన మందులు ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జ్వరం వంటి వ్యాధులతో చికిత్స కోసం వచ్చే వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, మలేరియా, డయేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వంటి వ్యాధులు సోకకుండా ముందస్తుగానే నివారణ చర్యలు చేపట్టాలని హితవు పలికారు. సీ.హెచ్.సీ పరిసరాల్లో పిచ్చి మొక్కలు పేరుకుపోయి ఉండడాన్ని గమనించిన కలెక్టర్, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. వైద్యుల కొరత తీవ్రంగా ఉందని స్థానికులు కలెక్టర్ దృష్టికి తేగా, నూతన భవనంలో అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నందున స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ ఆసుపత్రికి మార్చురీ మంజూరై నందున వెంటనే నిర్మాణాన్ని ప్రారంభించాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు.

కాగా, గాండ్లపేట్ అప్పర్ ప్రైమరీ స్కూల్ లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులు పూర్తయినందున తక్షణమే ఎం.బీ రికార్డు పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని, తద్వారా వర్క్ ఏజెన్సీలకు బిల్లులు మంజూరు చేయవచ్చని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న బోధన తీరును కలెక్టర్ పరిశీలించారు. ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారా అని విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు కలెక్టర్ మోర్తాడ్ శివారులో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. మోర్తాడ్ ఎంపిడిఓ ఆఫీసులో కొనసాగుతున్న ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సందర్శించి, దరఖాస్తులు పరిష్కరిస్తున్న తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.వి.దుర్గాప్రసాద్, డీసీహెచ్ఎస్ డాక్టర్ శివశంకర్, మోర్తాడ్ మండల ప్రత్యేక అధికారి మధుసూదన్ తదితరులు ఉన్నారు.




మోర్తాడ్ ఆస్పత్రిలో వైద్యసేవలపై రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్.. స్కూల్లో పూర్తయిన పనులు పరిశీలిస్తున్న కలెక్టర్

# దయ చూపని ధరణి

- ఆపరేటర్‌లకు ఆరు నెలలుగా అందని వేతనాలు
- ఈఎంఐలకు, కుటుంబ పోషణలకు అప్పులే దిక్కు

**నవతెలంగాణ-లింగంపేట్**




తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్నటువంటి ధరణి ఆపరేటర్లకు ఆరు నెలలుగా వేతనాలు రాకపోవడంతో ఈఎంఐలు కట్టలేక, కుటుంబ పోషణకు డబ్బులు లేక తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 25 మందిని తహసీల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఈ సెంటర్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే ప్రైవేట్ ఏజెన్సీ సంస్థ ద్వారా బీటెక్ ఎంసిఎంఎస్‌సి కంప్యూటర్ వృత్తిలో రెండు నుండి నాలుగు సంవత్సరాలలో ఉన్న వారిని నియమించింది ఇప్పటివరకు సక్రమంగా జీతాలు అందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్‌కు ప్రతినెల 12,031 రూపాయల వేతనం చెల్లిస్తున్నారు. గతంలో వీఆర్ఏలకు డిడివో అకౌంట్ ద్వారా జమ చేసినట్లుగా ధరణిలో పనిచేస్తున్నటువంటి ఫీల్డ్ టెక్నికల్ స్టాప్‌కు సైతం జమ చేయాలని వారు కోరుతున్నారు. ఇందులో పనిచేస్తున్నటువంటి ఫీల్ టెక్నికల్ అసిస్టెంట్ ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఇంక్రిమెంట్ ఇవ్వాల్సి ఉండగా ఇంక్రిమెంట్ ఇవ్వకుండా నెలసరి వేతనం సక్రమంగా జమ చేయడం లేదని వాపోతున్నారు. ఫిబ్రవరి 2024 నుండి జూన్ వరకు ఆరు నెలల వేతనాలు పెండింగ్‌లో ఉంచారని అన్నారు. జీతభత్యాల కోసం గత ప్రభుత్వంలో అధికారులు మరియు ప్రజాప్రతిని చుట్టూ తిరిగినా పత్రాలు సమర్పించినా ధరణి ఆపరేటర్లపై దయ చూపడం లేదన్నారు. చాలిసారని వేతనాలతో పనిచేస్తున్న ఆపరేటర్లకు వేతనాలు పెంచాలని కుటుంబ పోషణ భారంగా మారిందని ఒకవైపు నిత్యవసర సరుకులు ధరలు పెరిగిపోవడంతో కుటుంబం పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా జీవో నెంబర్ 63 ప్రకారం కంప్యూటర్ ఆపరేటర్లకు 31040 వేతనంఅమలు చేయాలని ధరణిలో పని చేస్తున్నటువంటి ఆపరేటర్లు ఆపరేటర్లను ఆదుకోవాలని ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు వారు కోరుతున్నారు.

## సీజనల్ వ్యాధులు రాకుండా పారిశుధ్య పనులు చేపట్టండి

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మున్సిపల్ ఎదుట ధర్నా




వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ(ఎం) నాయకులు

**నవతెలంగాణ-ఆర్మూర్**

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, పారిశుధ్య పనులు చేపట్టాలని సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేశ్ డిమాండ్ చేశారు. పార్టీ ఆధ్వర్యంలో ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి మున్సిపల్ కమిషనర్ రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లపు వెంకటేష్ మాట్లాడుతూ పట్టణంలో దోమల కాటు వలన ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని అన్నారు. 'వాతావరణం మార్పు వలన సీజనల్ వ్యాధులు వ్యాప్తిస్తున్నాయి. పట్టణంలో డెంగ్యూ, టైఫాయిడ్, చికూన్ గున్యా, జ్వరము వలన ప్రజలు తీవ్ర ఇబ్బందు లు పడుతున్నారు. కావున సీజనల్ వ్యాధులు రాకుండా పట్టణంతో పాటు స్లమ్ ఏరియాల్లో గుంతల్లో నీళు నిలిచిన చోట దోమల మందు కొట్టించి ప్రజలను కాపాడాలని' కోరారు. పట్టణంలో ఓపెన్ జిమ్ములకు ప్రజలు ఎక్కువ సంఖ్యలో వెళుతున్నారు జనాలు జిమ్ములో మెటీరియల్ ఏ ఒక్కటి కూడా పనిచేయడం లేదు తక్షణమే ఓపెన్ జిమ్‌ల రిపేరు చేయించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి కూతాడి ఎల్లయ్య, మండల నాయకులు తొగటి భూమేశ్వర్, బి రవి, జి కిషన్, ఎస్.కె రఫీ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

- మున్సిపల్ అధికారులకు కలెక్టర్ ఆదేశం
- ఎల్లారెడ్డిలో ఆశిష్ సాంగ్వాన్ పర్యటన

**నవతెలంగాణ-ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ సిబ్బందికి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. వర్షాకాలం దృష్ట్యా రోడ్లపై గుంతల్లో మురుగునీరు నిలవకుండా చూడాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ శ్రీహరిని ఆదేశించారు. ఎల్లారెడ్డిలో కలెక్టర్ శుక్రవారం పర్యటించారు. ఎల్లారెడ్డి పట్టణంలోని పెద్ద చెరువు ట్యాంక్ బండ్ నిర్మాణం పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణం పనులను సత్వరమే పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. పనుల పురోగతి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రిని సందర్శించారు. ఆస్పత్రిలో ఉన్న మందులు, సిబ్బంది వివరాలను పర్యవేక్షణ అధికారి రవీంద్ర మోహన్ అడిగి తెలుసుకున్నారు.




ఎల్లారెడ్డి చెరువుతో పాటు పరిసరాలను పరిశీలిస్తున్న కలెక్టర్.. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ..

**పట్టుదలతో చదవి ఉన్నత శిఖరాలు చేరాలి**

అనంతరం ఎల్లారెడ్డి కస్తూరిబా బాలికల పాఠశాలను సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను పరిశీలించారు. తాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణం, తరగతి గదులలో మరమత్తు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులకు ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. సాంకేతిక విద్యను అధ్యాపకులు బోధిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ పాఠాలు తమకు బోధిస్తున్నారని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. విద్యార్థులు పట్టుదలతో చదివి భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థినులకు పౌష్టికాహారం అందించాలని కోరారు. పాఠశాల ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షించవలసిన బాధ్యత విద్యార్థినులపై ఉందని తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీవో ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి, ఇన్చార్జి జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, అటవీ, నీటిపారుదల, మున్సిపల్, విద్యుత్తు, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**అంగన్‌వాడీల్లో పూర్వప్రాథమిక విద్య**

అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమ్మ మాట- అంగన్‌వాడీ బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఎల్లారెడ్డి మండలం హాజీపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కట్టకింది తండా అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. పిల్లలకు అక్షరాలు, అంకెలు, ఆటపాటలతో కూడిన విద్యను బోధించాలని సూచించారు. ఐదేళ్లు పూర్తయిన పిల్లలకు ప్రీస్కూల్ ధ్రువీకరణ పత్రాలు అందించాలని కోరారు. అంగన్వాడి కేంద్రంలో మరమత్తుల కోసం ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. గణితం, ఆంగ్లంలో విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు సరైన సమాధానాలు చెప్పడంతో వారిని అభినందించారు. విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు.

**శిఖం భూములు సర్వే చేపట్టాలి**

కట్టకింది తండాలో సురాయి చెరువు గతంలో 86 ఎకరాల శిఖం భూమి ఉండగా ప్రస్తుతం 40 ఎకరాలు మాత్రమే ఉందని 46 ఎకరాలు కబ్జాకు గురైందని రైతులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. శిఖం భూమిని సర్వే చేసి హద్దులు పాతాలని వేడుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ తక్షణమే చెరువు భూమిని సర్వే చేసి శిఖం భూమి అక్రమణకు గురికాకుండా చర్యలు చేపట్టాలని ఎల్లారెడ్డి ఆర్డిఓ ప్రభాకర్ ను ఆదేశించారు. శిఖం భూమి సర్వే పూర్తి చేసి హద్దులు పాతాలని సూచించారు. ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. విద్యార్థులతో మొక్కలు నాటించారు. మొక్కలు నాటడం వల్ల భావితరాలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో జిల్లా శిశు, మహిళా, వయో వృద్ధుల సంక్షేమ శాఖ అధికారి బావయ్య ఇంచార్జ్ జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్, ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కాలే..

- బ్యాంకుల చుట్టూ తిరుగుతున్న రైతులు
- ఎలాంటి ఉత్తర్వులు రాలే : బ్యాంక్ అధికారులు



బ్యాంకు అధికారులను కలిసి మాట్లాడుతున్న రైతులు

**నవతెలంగాణ-మాక్లూర్**

తమకు రుణమాఫీకాలేదంటూ పలువురు రైతులు బ్యాంకులకు చక్కర్లు కొడుతున్నారు. అటు పంచాయతీ కార్యాలయంతో పాటు బ్యాంకులకు తిరుగుతూ రుణమాఫీ లిస్టులో తమ పేరు రాలేదని వాపోతున్నారు. బ్యాంకులకు వెళ్లి ఆరా తీయగా.. తమ నుంచి ఎలాంటి రిపోర్ట్ తీసుకోలేదని, ఎలాంటి ఉత్తర్వులు రాలేవంటూ బ్యాంక్ అధికారులు వెల్లడిస్తున్నారు.

మాక్లూర్ మండల కేంద్రంలోని ఇండియన్ బ్యాంక్ మేనేజర్‌ను రైతులు కలిసి తమ రుణ మాఫీ రాలేదంటూ వాకబు చేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ తమ వద్ద నుంచి ఎలాంటి రిపోర్ట్ తీసుకోలేదని, తమకు ఎలాంటి ఉత్తర్వులు రాలేవని రైతులకు తెలుపుతున్నారు. గురువారం రాత్రి వరకే జమ అవుతాయని ఒక వైపు ఎమ్మెల్యేలు, సీఎం ప్రకటించారని, తమకు మాత్రం ఇంకా రాలేవంటూ పాస్‌బుక్కులు పట్టుకొని తిరుగుతూ కనిపించారు.

కాగా ఈ విషయమై వ్యవసాయశాఖ అధికారులను ఆరా తీయగా.. బ్యాంకు ఖాతాల సమస్యలున్న వారికి రుణమాఫీ కాలేదని వాటిని పరిష్కరించి రుణమాఫీ వర్తింపజేయనున్నట్టు తెలిపారు.

## ఈపాస్ మెషిన్‌తోనే విత్తనాలు, ఎరువులు విక్రయించాలి

- పలు దుకాణాలను తనిఖీ చేసిన డీఏవో వాజిద్ హుస్సేన్



రికార్డులు తనిఖీ చేస్తున్న అధికారి

**నవతెలంగాణ-ముప్కాల్**

విత్తనాలు, ఎరువులని తప్పనిసరిగా ఈ పాస్ మెషిన్ ద్వారా మాత్రమే విక్రయించాలని, లేకుంటే అట్టి దుకాణాల లైసెన్స్‌లు రద్దు చేస్తామనిడీఏవో వాజిద్ హుస్సేన్ హెచ్చరించారు. ముప్కాల్ మండల పరిధిలోని ఎరువుల విక్రయ దుకాణాలను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా దుకాణాలలో, సహకార సంఘాల పరిధిలో ఎరువుల నిల్వలను పరిశీలించారు.

రైతులు సైతం అవసరం మేరకే యూరియా వాడాలని, అధికంగా వాడినట్లయితే శాకీయ పెరుగుదల అధికమయి చీడ పీడలు ఆశిస్తాయని వెల్లడించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రాజ్ కుమార్, ఏఈవో నిషికాంత్, ఎరువుల దుకాణ యజమానులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నాడు రైతు కన్నీరు.. నేడు ఆనందభాష్పం

- రుణమాఫీ పట్ల షబ్బీర్‌అలీ..
- పార్టీ శ్రేణులతో కలిసి బైక్ ర్యాలీతో సంబరాలు



రుణమాఫీ సంబరాల్లో భాగంగా ఎడ్లబండిపై వస్తున్న షబ్బీర్‌అలీ

**నవతెలంగాణ-కామారెడ్డి**

గత ప్రభుత్వంలో రైతు కంట కారిన కన్నీటి బొట్టు నేడు ఆనంద బాష్పంగా రూపు మార్చుకున్నదని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ అన్నారు. ప్రజా పాలనలో తమ ఆలనా పాలన ఇక కాంగ్రెస్ ప్రభుత్వం చూసుకుంటదన్న నమ్మకం రైతుల కళ్లల్లో కనబడుతుందని అన్నారు. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల కేంద్రం, పాల్వంచ మండల కేంద్రం తోపాటు బీబీపేట మండల కేంద్రంలో రైతు రుణమాఫీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మాచారెడ్డి గ్రామం నుండి గజ్యానాయక్ తండా రైతు వేదిక వరకు వేలాది మంది రైతులతో ర్యాలీగా బయలుదేరి సంబరాల్లో పాల్గొన్నారు. అనంతరం ఎడ్ల బండిపై ఊరేగింపుగా పాల్వంచలో, బీబీపేట్‌లో భారీ బైక్ ర్యాలీలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారు. గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొందన్నారు. రైతులు బ్యాంకుల్లో ఉన్న రుణ విముక్తి కావడంతో సంతోషం లో ముఖ్యమంత్రికి రైతన్నలు పాలాభిషేకాలు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, లోయపల్లి నర్సింగరావు, గణేష్ నాయక్, గంగాధర్, రావుల ప్రభాకర్, ఎలాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**49,540 మంది రైతులకు రుణమాఫీ : డీఏవో**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన లక్ష వరకు రుణమాఫీ కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 49540 మంది రైతులు లక్ష రూపాయల రుణమాఫీకి అర్హులనీ జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో 154 అకౌంట్లో సమస్య ఉన్నదని, 102 మూసి వేయబడ్డాయని, 306 అకౌంట్లు సరిగా లేవని, మూడు అకౌంట్లో లావాదేవీలు నడవడం లేదని, అన్ని సరిగా ఉన్న 48 వేల 975 మంది రైతుల అకౌంట్లో డబ్బులు జమచేసినట్టు తెలిపారు. సమస్యాత్మకంగా ఉన్న 565 అకౌంట్లో రైతులకు త్వరలోనే డబ్బులు అందజేయనున్నట్టు తెలిపారు.

## పసుపులోడ్ లారీని ఎత్తుకెళ్లిన దొంగలు


- జన్నేపల్లి వద్ద పట్టుకున్న పోలీసులు

**నవతెలంగాణ-కంఠేశ్వర్/నవీపేట్**



రూ.50 లక్షల విలువైన పసుపు లోడ్ తీసుకెళ్తున్న లారీని గుర్తుతెలియని దుండగులు ఆర్టిఏ అధికారులు అని చెప్పి హైజాక్ చేసి ఎత్తుకెళ్లారు. యజమాని ఫిర్యాదు మేరకు పోలీసులు రంగ ప్రవేశం చేసి ట్రేస్ చేసి నవీపేట్ మండలం జన్నేపల్లి వద్ద గురువారం పట్టుకున్నారు. ఒకటవ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ విజయ్ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ నగరం నుంచి రెండు రోజుల కిందట పసుపు లోడ్‌తో లారీ గుంటూరు వెళ్లాల్సి ఉంది. అయితే ఈ క్రమంలో ఇందల్వాయి టోల్ ప్లాజా సమీపంలో కారులో వచ్చిన దుండగులు తాము ఆర్టీఏ అధికారులమని లారీని రోడ్డుపై ఆపివేయించారు. డ్రైవర్‌ను దించేసి లారీ తీసుకొని పరార్ అయ్యారు. ఆ తర్వాత లారీని నిజామాబాద్‌కు తీసుకువచ్చి పలు చోట్ల గురువారం పసుపు విక్రయించారు. తర్వాత జన్నేపల్లికి లారీని తీసుకొని వెళ్లారు. లారీలోని సంచులను ఇతర వాహనాల్లోకి మార్చి అమ్ముకోవాలని నిర్ణయించుకున్నారు. నవీపేటకు చెందిన ఓ వ్యక్తి మూడు వాహనాలను తీసుకుని జన్నేపల్లి వెళ్లాడు. అక్కడ లోడ్ నింపుతుండగా చూసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో నిజామాబాద్ వన్ టౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసులు రావడంతో డ్రైవర్ లారీని అక్కడే వదిలేసి పారిపోయారు. కిరాయి కోసం వెళ్లిన వాహన డ్రైవర్లను పోలీసులు పట్టుకుని విచారణ చేస్తున్నారు. పంట విలువ రూ.50 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. నిజామాబాద్ ఒకటో ఠాణాలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నగరంలో కుక్కల బెడద నివారణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు




**నవతెలంగాణ-కంఠేశ్వర్**

నిజామాబాద్ నగరంలో కుక్కల బెడద నివారణకు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. కాలనీల్లో కుక్కల బెడద ఉంటే 08462-220234 నంబర్‌కు కాల్ చేయాలని నిజామాబాద్ మున్సిపల్ శాఖ అధికారులు సూచించారు. అంతేకాకుండా అధికారులు నగరంలోని వివిధ కాలనీల్లో యానిమల్ బర్త్ కంట్రోల్ టీంలను రంగంలోకి దించారు. బృందాల సభ్యులు వీధుల్లోని శునకాలను పట్టుకుని వాటికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నవతెలంగాణ-ఆర్మూర్/మక్లూర్**

పట్టణం, పేర్కిట్, మామిడిపల్లి మున్సిపాలిటీ గ్రామాలతో పాటు చుట్టు పక్కల మండల గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని డివిజనల్ విద్యుత్ శాఖ అధికారి హరి చందు శుక్రవారం తెలిపారు. మధ్యాహ్నం 2గం'ల నుండి 4గం'ల వరకు 132/33 కేవీ సబ్ స్టేషన్ నందు మైంటైనెన్స్ పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

**మాక్లూర్ :** మండల పరిధిలోని విద్యుత్ సబ్ స్టేషన్ మారమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఎం. అశోక్ శుక్రవారం తెలిపారు. శనివారం మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు సరఫరాకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.

## రెండు లక్షల రుణమాఫీపై జాగ్రత్తలు వహించాలి

- ఎస్ఐ భాస్కరా చారి

**నవతెలంగాణ-ముప్కాల్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని, రూ 2 లక్షల రూపాయల రుణమాఫీపై వచ్చే మెసేజ్ లు, లింకులు, ఫోన్ సంభాషణలపై జాగ్రత్తలు వహించాలని ఎస్ఐ భాస్కరా చారి శుక్రవారం ఒక ప్రకటనలో రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని మండల ప్రజలు, రైతులు గ్రహించాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలని తెలిపారు. ఫోన్లలో ఓటిపిలు, ఓఎల్ఎక్స్, పేటిఎం, గూగుల్ పే, అప్ డేట్ చేయమని వస్తే స్పందించవద్దని తెలిపారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు.

## బాయ్స్ ఫర్ చేంజ్ కార్యక్రమం

**నవతెలంగాణ-ఆర్మూర్**



పట్టణ కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర జూనియర్ కళాశాలలో శుక్రవారం వాయిస్ ఫర్ గర్ల్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పది రోజుల క్యాంపులో భాగంగా శుక్రవారం ఛాయిస్ ఫర్ చేంజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిబిరం కౌమారదశలో ఉన్న బాల బాలికలు తమ భవిష్యత్తు గురించి ఆలోచించడానికి, విద్య కెరియర్ ఎంపికలను అన్వేషించడానికి వీలు కల్పిస్తుందని తెలిపారు. వారిలో ఆత్మవిశ్వాసాన్ని కల్పిస్తుందని, సమస్యలు ఎదురైనప్పుడు ధైర్యంగా ఎదుర్కొనేందుకు నమ్మకాన్ని ఇస్తుందని అన్నారు. సమాజంలో బాలుర పాత్ర, బాలికల పట్ల కలిగి ఉండాల్సిన ప్రవర్తన గురించి శిక్షకుల ద్వారా వివిధ కార్యక్రమాల ద్వారా తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌కు విల్లా స్టైల్స్, ఫీల్డ్ కోఆర్డినేటర్ అజయ్ వర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, శిక్షకులు శ్రీనాథ్ రెడ్డి, నితిన్, కిషన్, మనోజ్, యోనాస్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

**నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ**

రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.గౌతమ్ కుమార్, జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా కమిటీ సమావేశం కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో విద్యారంగాన్ని కెసిఆర్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అయినా విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్స్ 8 వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలని, రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీలకు రెగ్యులర్ వీసీలను నియమించాలని, మెస్ చార్జీలు పెంచి హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని అన్నారు. విద్యాశాఖ మంత్రిని నియమించాలని, శ్రీ చైతన్య నారాయణ విద్యాసంస్థలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు ప్రిన్స్, దేవిక , జిల్లా నాయకులు నిఖిల్, మనోజ్, రవీందర్, రామకృష్ణ, అక్షయ్, ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి అభినందన

**నవతెలంగాణ-మోర్తాడ్**



అభినందిస్తున్న ప్రిన్సిపల్

మండల కేంద్రానికి చెందిన చతురస్ర పాఠశాల విద్యార్థి రిత్విక్ సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ బహుమతి సాధించిన విద్యార్థికి ప్రిన్సిపాల్ ఎస్ఎన్ గిరి శుక్రవారం అభినందించారు. ఈనెల 14న చెన్నైలో జరిగిన అండర్-8 విభాగం సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి సాధించాడని తెలిపారు. చిన్నతనం నుండే కరాటే శిక్షణ పొందుతూ వివిధ పోటీల్లో ప్రతిభ కనబరచడం అభినందనీయమని అన్నారు. ఇదే స్పిరిట్‌తో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి బహుమతులు పంపిణీ చేశారు.

## మొక్కలుంటేనే మానవ మనుగడ

- చిట్టాపూర్‌లో వనమహోత్సవం



మొక్కను నాటుతున్న ఎక్సైజ్ అధికారి

**నవతెలంగాణ-బాల్కొండ**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 75వ వన మహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామంలో ఎక్సైజ్ శాఖ, మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి పలువురు మొక్కలు నాటారు. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక అధికారిని రసూల్ బి, ఎక్సైజ్ శాఖ ఎస్సై స్టీఫెన్, ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ఏఎస్ఐ రాజేశ్వర్ రెడ్డి, ఏపీఓ ఇందిరా, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి,పోలీసు సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ పరిశీలన



వాటర్ గ్రిడ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**నవతెలంగాణ-డిచ్‌పల్లి**

ఇందల్ వాయి మండల కేంద్రంలో ఉన్న మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ ను శుక్రవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి నాయకులు, కార్యకర్తలు, అధికారులతో కలిసి సందర్శించి వివరాలను అధికారులకు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొత్కురి నవీన్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులూ తదితరులు పాల్గొన్నారు.

# ఏకకాలంలో రుణమాఫీ.. చారిత్రాత్మకం

- ర్యాలీ, సన్మానాలు,
- ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం
- రుణమాఫీ సంబరాలు

**నవతెలంగాణ-ఆర్మూర్**



ఆర్మూర్ : అంబేద్కర్ విగ్రహానికి నివాళ్లు అర్పిస్తున్న నాయకులు



కమ్మర్‌పల్లి: బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

నూతనంగా ఎన్నికైన తెలంగాణ మినరల్స్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి , తెలంగాణ సొసైటీ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డిని నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి శుక్రవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ అర్గుల్ రాజారాం విగ్రహాలకి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో మాజీ నిజాంసాగర్ కెనాల్ చైర్మన్ యల్లా సాయి రెడ్డి మున్సిపల్ చైర్మన్ వన్నెల్ దేవి అయ్యప్ప శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్, సర్పంచుల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు గోర్తా రాజేందర్, దాసరి సునీల్ కుమార్, మారుతి రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**కమ్మర్‌పల్లి :** మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీకి శ్రీకారం చుట్టడాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకెట రవి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి, భీంగల్ చౌరస్తా వద్ద బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సుంకెట రవి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫికి శ్రీకారం చుట్టి, మొదటి విడతలో రూ. లక్ష వరకు ఉన్న రైతుల రుణాలను మాఫీ చేశారన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫి ఇప్పటివరకు దేశంలో ఏ ప్రభుత్వం చేయలేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యమన్నారు. ఆగస్టు 15 లోపు అర్హులైన రైతులందరికీ 2 లక్షల రుణమాఫి జరుగుతుందని అన్నారు. రానున్న రోజుల్లో పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తుందని తెలిపారు. అనంతరం భీంగల్ పట్టణ కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన సన్మాన కార్యక్రమానికి తరలి వెళ్లారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలెపు నరసయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి శ్రీనివాస్, నాయకులు బుచ్చి మల్లయ్య, నిమ్మ రాజేంద్రప్రసాద్, ఉట్నూరి ప్రదీప్, పూజారి శేఖర్, వేములవాడ జగదీష్, సల్లూరి గణేష్ గౌడ్, నాగపూర్ అశోక్, మైసల అర్జున్, కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-మోపాల్**

రైతు రుణమాఫీ అమలుతో మంచిప్ప గ్రామంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు, ఉమ్మడి మండల మాజీ ఎంపీపీ యాదిగిరి ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి కార్యదర్శి నాగేశ్ రెడ్డి, ముప్పగంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. 2022 మే 6న వరంగల్‌లో లక్షలాది మంది రైతుల సమక్షంలో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించారని దానికి అనుగుణంగా సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తారని అన్నారని తెలిపారు. దానికంటే ముందుగానే రైతులకు రుణమాఫీ జరుగుతుందన్నారు. ఏకకాలంలో రుణమాఫీ చేయడం అనేది చారిత్రాత్మక ఘట్టమని, గతంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జరిగిందని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో జరుగుతుందని రుణమాఫీ తెలిపారు. మొదట లక్ష రూపాయల లోపు రుణాలను మాఫీ చేయడం ద్వారా ఒక్కరోజే 6098 కోట్ల రూపాయల నిధులు రైతుల ఖాతాలో జమ చేశారని అన్నారు. నిజామాబాద్ జిల్లాకు రూ.226 కోట్లు రుణమాఫీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న పార్టీ దోచుకోవడం, దాచుకోవడం తప్ప రైతుల గురించి ఏరోజు ఆలోచించలేదని అన్నారు. అతి త్వరలో రైతు భరోసా కార్యక్రమం కూడా ఉంటుందని ఆయన తెలిపారు. రుణమాఫీ చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో భూపాల్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు భూన్నె రవి, అమ్రాబాద్ రవి, వెంకట్ రామ్, సాయికుమార్, పాష, రాజేష్, సాయికుమార్, దేవేందర్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

## చలో హైదరాబాద్‌కు తరలిన అంగన్వాడీలు

**నవతెలంగాణ-కమ్మర్‌పల్లి**



హైదరాబాద్‌కు బయలుదేరిన అంగన్‌వాడీ టీచర్లు

అంగన్వాడి టీచర్లకు, హెల్పర్లకు నష్టం కలిగించే జీవో 10 ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తలపెట్టిన చలో హైదరాబాద్‌కు మండలంలోని అంగన్వాడీ ఉద్యోగులు తరలి వెళ్లారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ భీంగల్ ప్రాజెక్టు ఉపాధ్యక్షురాలు యమున ఆధ్వర్యంలో అంగన్వాడి ఉద్యోగులు చలో హైదరాబాద్ కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా యమున మాట్లాడుతూ దశాబ్దాల పాటు విధులు నిర్వర్తించి సేవలందించిన అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ కు ప్రభుత్వం తగిన రీతిలో రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి విధుల నుండి తప్పించాలన్నారు. జీవో నెంబర్ 10ని తక్షణమే రద్దు చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచడంతోపాటు పెన్షన్, వీఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి ఉద్యోగుల ఇతర సమస్యలను కూడా ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెట్టింపు చేస్తామని మహిళాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రకటించినట్లుగా టీచర్లకు రూ.2లక్షలు, హెల్పర్లకు రూ.లక్ష అందించేలా కొత్త జీవోను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుతోపాటు ఈ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా హామీలను అమలు చేయాలన్నారు. ఆయాలకు పాత పద్ధతిలోనే పదవ తరగతి విద్యార్హతతో ప్రమోషన్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద కంచె ఏర్పాటు చేయండి

**నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ**



మెట్లకు ఆనుకుని ఉన్న ట్రాన్స్‌ఫార్మ వైర్లు

నిజామాబాద్ నగరంలో బోధన్ బస్టాండ్ వెనకాల ఎస్బిఐ బ్యాంక్ మెట్లు దిగే మార్గంలో ట్రాన్స్కో అధికారులు ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్ బాక్స్‌కి రక్షణ కవచం ఏ ర్పా టు చే యా లని ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు అన్నారు. జనసంచారంగల ప్రాంతంలో ఇలా ఉంటే ఎలాగని స్థానికులు వారు ప్రశ్నించారు. అక్కడికి వచ్చిన వారు కనీసం కాలు స్లిప్పై పడితే కరెంట్ షాక్‌తో ప్రాణాలు పోయే అవకాశం ఉందని వాపోయారు. ఈ విషయాన్ని సంబంధిత ట్రాన్స్‌కో అధికారులు గమనించి వెంటనే అక్క కంచె ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. లేకుంటే ఎంఆర్పిఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిజామాబాద్ పవర్ హౌస్‌లోగల ఎస్‌ఈ ఆఫీసుని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు సరికెల పోశెట్టి మాదిగ, శీలం యాదగిరి మాదిగ, కాదేశి నవీన్ కుమార్ మాదిగ, మహేష్ మాదిగ, ప్రవీణ్ మాదిగ, యమునా మాదిగ తదితరులు పాల్గొని ట్రాన్స్కో అధికారులను హెచ్చరించారు.

## నాణ్యమైన చేప పిల్లలను అందించండి

- తహశీల్దార్‌కు విన్నవించిన మత్స్యకారులు

**నవతెలంగాణ-బాల్కొండ**



నాణ్యమైన చేపపిల్లలు అందించాలని మండల గంగపుత్ర సంఘం సభ్యులు శుక్రవారం తహశీల్దార్ అద్ద శ్రీధర్‌కు వినతి పత్రం అందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గంగపుత్రుల జీవన ఉపాధి కోసం ప్రతి సంవత్సరం 100శాతం సబ్సిడీతో చేప పిల్లల పంపిణీ చేస్తుందని తెలిపారు. కానీ కాంట్రాక్టర్లు నాసిరకమైన తెలాపియా, పంపేంట్లు చేప పిల్లలు పోయడం వల్ల గంగపుత్రులకు తీవ్ర నష్టం జరిగి ఆర్థికంగా నష్టపోతున్నామనీ అన్నారు. నాణ్యమైన రవాట, కట్ల, బంగారు తీగ, మెరుగు, గ్రాస్‌కార్ లాంటి చేప పిల్లలు అందించి ఆదుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బట్టు ప్రవీణ్, సత్యనారాయణ, తోపారం సుధాకర్, మల్లెం సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## బాడీ ఫ్రీజర్ అందజేత

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

లయన్ సారా నిజామాబాద్ ఆధ్వర్యంలో డిచ్‌పల్లి మండలం యానంపల్లి గ్రామానికి బాడీ ఫ్రీజర్‌ను గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామ అభివృద్ధి కమిటీ గ్రామ పెద్దలకు సింగిల్ విండో చైర్మన్ రామచంద్ర గౌడ్ కోరిక మేరకు లయన్ సహారా తరపున అందజేయడం జరిగిందని జిల్లా కార్యదర్శి ఉదయ సూర్య భగవాన్ తెలిపారు. లయన్ సహారా ద్వారా మరిన్ని సేవలు అందిస్తామని లయన్ అధ్యక్షులు నరసింహారావు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ధనుంజయ రెడ్డి, సింగిల్ విండోస్ చైర్మన్ రామచంద్ర గౌడ్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అంజయ్య, కార్యదర్శి అంకం గిరి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కోడిగుడ్లు, నిత్యావసర వస్తువులు ప్రభుత్వమే సప్లై చేయాలి

- ఎండీఎం రాష్ట ఉపాధ్యక్షులు చక్రపాణి
- విద్యాశాఖ అధికారికి వినతి

**నవతెలంగాణ-బాల్కొండ**

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం బాల్కొండ ఉమ్మడి మండలం విద్యాధికారి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు నెలల నుండి బిల్లులు రాక మధ్యాహ్న భోజన కార్మికులు ఇబ్బందులు ఎదురుకుంటున్నారని అన్నారు. ఐదు నెలల నుంచి దుకాణం దారులు దగ్గర కార్మికులు తమ వస్తువుల్ని తాకట్టు పెట్టి వాళ్లకు డబ్బులు చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పైగా కోడిగుడ్లు పెట్టాలి, రాగి జావ పెట్టాలని చెప్పి చెప్పడం సరి అని కాదని ప్రభుత్వం తీరు మార్చు కోవాలని కోరారు. నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలనీ తెలిపారు.నిత్యావసర వస్తువుల సప్లై చేసి గ్యాస్ తో సహా మాకు అందించాలని కోరారు. గత సంవత్సరం ఇచ్చిన మాట ప్రకారం 10వేలు వేతనం ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కోడిగుడ్డుకు ప్రభుత్వం నుంచి ఐదు రూపాయలే వస్తున్నాయి. రాగి జావాకు సత్యసాయి సమితి కి 1:25 పై ప్రభుత్వం ప్రతినెల ఇస్తున్నారని, మధ్యాహ్న భోజనం వర్కర్స్‌కు రాగి జావా చేసినందుకు ఏమి కూడా ఇవ్వడం లేదని తెలిపారు. రాగిజావకు రెండు రూపాయల 2 స్లాబ్ రేటు ఇవ్వాలని కోరారు. లేకుంటే రాబోయే కాలంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు ప్రమీల, లక్ష్మి, మమత, శశికళ, నర్సయ్య, కార్మికులు పాల్గొన్నారు.

## టై ,బెల్టుల వితరణ

**నవతెలంగాణ-ఆర్మూర్**

మండలంలోని పి ఫ్రీ ఉన్నత పాఠశాలలోని వ్యాయామ ఉపాధ్యాయులు గంగారెడ్డి శుక్రవారం విద్యార్థులకు ఉచితంగా టై బిల్టులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విశ్వనాధ్, ఉపాధ్యాయులు కృష్ణ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయాలి

**నవతెలంగాణ-ఏర్గట్ల**



సమావేశంలో మాట్లాడుతున్న పూర్ణానందం

రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పూర్ణానందం అన్నారు. మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల నాయకులు శుక్రవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక మునుపు, ఎన్నికల ప్రచారంలో భాగంగా రైతులకు ఏకకాలంలో ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామినిచ్చిందని తెలిపారు. ఇప్పుడు విడతల వారిగా రుణమాఫీ చేస్తామనడం ఏంటని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చాక రైతుబంధు సహాయాన్ని ఎకరానికి 10 వేల రూపాయల నుండి 15 వేల రూపాయలకు పెంచుతామని తెలిపారు. ఆ బాధ్యతను కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని రేవంత్ రెడ్డి అన్నారని, యావత్ రైతాంగాన్ని మోసం చేయడం ఆయనకు తగదని అన్నారు. ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయకుంటే రైతుల పక్షాన పోరాడుతామని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉపేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ జక్కని మధుసూదన్,మండల ప్రధాన కార్యదర్శి బద్దం శ్రీనివాస్ రెడ్డి,నాయకులు నెరేళ్ల లింగారెడ్డి,దేవుడు నర్సయ్య,రొక్కెడ మోహన్,కట్కం సాగర్,వేశాల నర్సారెడ్డి,ప్రవీణ్ యాదవ్,కూతురు సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కు అందించిన తహసీల్దార్

**నవతెలంగాణ-బోధన్**

సాలూరా మండలానికి చెందిన సింగడి హన్మబాయి అనే లబ్దిదారులకు శుక్రవారం సాలూర మండల తహసీల్దార్ రమేష్ కళ్యాణలక్ష్మి చెక్కును అందించారు. ఈ సందర్భంగా లబ్దిదారులు సింగడి హన్మాబాయి మాట్లాడుతూ.. నిరుపేదలైన తమ వివాహానికి ప్రభుత్వం లక్ష రూపాయల కళ్యాణలక్ష్మి చెక్కును అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆమె ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు బొర్ర ఇల్తెపు గంగారాం, సింగడి పాండు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న తహసీల్దార్

## మత్తు పానీయాలవల్ల అనర్థాలపై అవగాహన

**నవతెలంగాణ-రెంజల్**

నేటి సమాజంలో యువత చెడు వ్యసనాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని రెంజల్ ఎస్ఐ ఈ.సాయన్న అన్నారు. శుక్రవారం మండలంలోని కందకుర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు మత్తు పానీయాలు సేవించడం ద్వారా కలిగే నష్టాల గురించి వివరించారు. చిన్నతనం నుంచి విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, డ్రగ్స్ వైపు వెళ్లకూడదన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ కరీం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

# రైతులకు అండగా కాంగ్రెస్

- జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు
- పలు మండలాల్లో రుణమాఫీ సంబురాలు

**నవతెలంగాణ-బిచ్కుంద/మద్నూర్/జుక్కల్**

దేశానికి అన్నం పెట్టే రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి రాష్ట్రంలో ఇక ముందు ఉండబోదని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటు రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రుణమాఫీ సంబరాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన రైతులు మండల కేంద్రంలో బాణాసంచా పేల్చి ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. రైతు వేదిక వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం రైతులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నం పెట్టే అన్నదాతలకు రుణ విముక్తులను చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రిమండలి రెండు లక్షల వరకు రైతుల రుణాలను మాఫీ చేయడానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. లక్ష రూపాయల లోపు రుణాలు ఉన్న రైతులకు 6 వేల కోట్ల నిధులతో రైతుల రుణ ఖాతాల్లో నేరుగా నగదు జమ చేసి మాఫీ చేసిందని వివరించారు. జుక్కల్ నియోజకవర్గంలో మొత్తం 15,500 రైతు కుటుంబాలకు 80 కోట్ల రూపాయల రుణమాఫీ జరిగిందని అన్నారు. కామారెడ్డి జిల్లా మొత్తంలో అత్యధికంగా పిట్లం మండలంలో 3,750 మంది రైతులకు రుణమాఫీ జరిగిందని అన్నారు. రేషన్ కార్డు లేని రైతులకు కూడా రుణమాఫీ చేస్తామని రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున అప్ప, పిసిసి డెలికేట్ విట్టల్ రెడ్డి, మాజీ డిసిసిబీ డైరెక్టర్ వెంకటరామిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు ధర్పల్లి గంగాధర్, నాయకులు హాజీ బాబ్రాజ్, బాల్ కిషన్, పత్తిలింగురాం, నాయకులు, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



జుక్కల్ : ఎడ్లబండిపై నుంచి అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే



బిచ్కుంద : చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే

**మద్నూర్ :** రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిందని జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు అన్నారు. శుక్రవారం సాయంత్రం మద్నూర్ మండల కేంద్రంలో రుణమాఫీ సంబరాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎడ్లబండ్ల, ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. టపాకాయలు కాల్చి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఎండి ముజీబ్, డిప్యూటీ తహసీల్దార్ భారత్, ఆర్ఐ శంకర్, ఏఈవోలు ప్రియాంక, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**జుక్కల్ :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ప్రయివేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావ్ మాట్లాడారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్, నాగల్‌గావ్ అనిల్, గొల్ల హన్మండ్లు, రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో మొక్కలు నాటిన ఎక్సైజ్ పోలీసులు



వనమహోత్సవంలో పాల్గొన్న ఎక్సైజ్ అధికారులు

**నవతెలంగాణ-ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండల పరిధిలోని లక్ష్మాపూర్, సబ్దల్‌పూర్ గ్రామాలలో శుక్రవారం ఈత మొక్కలు నాటినట్లు ఎల్లారెడ్డి ఎక్సైజ్ సిఐ షాకీర్ హైమద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 సంవత్సరం వన మహోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకొని లక్ష్మాపూర్ గ్రామ ట్యాంక్ బండ్ నందు 500 ఈతముక్కలను, శబ్దల్పూర్ గ్రామ కుంట కట్ట దగ్గర 500 ఈత మొక్కలు నాటామని, ఈ మొక్కలు సంరక్షిస్తే పచ్చదనంతో పాటు స్థానిక గీత కార్మికులకు ఉపాధి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎక్సైజ్ స్టేషన్ ఎస్ఐ గంగాధర్, ఎక్సైజ్ సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, స్థానిక గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పొతంగల్‌లో ఫ్రైడే డ్రైడే



టైర్స్‌లో నిల్వనీటిని పరిశీలిస్తున్న ఆరోగ్య విస్తరణ అధికారి

**నవతెలంగాణ-పోతంగల్**

మండల కేంద్రంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా పరిశీలించినట్టు ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ శుక్రవారం పరిశీలించారు. 6వ బ్లాక్ పరిసరాలలో దోమల లార్వా చెడిపోయిన వస్తువులలో, కుండీలలో, టైర్స్‌లో గమనించి తొలగించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త సంగీత, ఆశా అనిత తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

**నవతెలంగాణ-బోధన్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేయడంతో శుక్రవారం సాలురా మండలంలోని హున్సా, కుమ్మన్‌పల్లి గ్రామాలలో రైతులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, రైతులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడికె నరేష్ రెడ్డి, బొప్పారెడ్డి రఘుపతి రెడ్డి, తోకల అంజయ్య, అడ్డగట్ల గంగాధర్, ఉషం సంజీవరెడ్డి, దొడ్ల రాజిరెడ్డి, బుడిమే శ్రీనివాస్‌రెడ్డి, గంగస్ పోచయ్య, ఆవుల లాలయ్య, సంతోష్ పటేల్ పాల్గొన్నారు. హున్స గ్రామంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మందర్న రవి, మాజీ ఎంపీటీసీలు శంకర్ పటేల్, శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్, ఈరయప్ప, మర్కాల్ శివకుమార్, హనుమాన్లు, వలకొండ నరేందర్, గడ్డం శీను, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి

**నవతెలంగాణ-దోమకొండ**

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహ్మద్ షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యుడు తిరుమల్ గౌడ్ కోరారు. దోమకొండ మండల కేంద్రంలోని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాతు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ సందర్భంగా మహ్మద్ షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో లింగుపల్లి గ్రామం నుండి 300 బైకులతో ర్యాలీగా, దోమకొండకు ఇందిరా గాంధీ చౌరస్తా వద్దకు వచ్చి, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తారని వివరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించి, బైకులపై రైతు వేదిక వద్దకు చేరుకొని అక్కడ సంబరాలు నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, రామస్వామి గౌడ్, కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి, నల్లపు శ్రీనివాస్, ఫిరంగి రాజేశ్వర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారం మధుసూదన్, సిద్ధారెడ్డి, రమేష్ నర్సింలు, గోపాల్ రెడ్డి బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌గా శంకర్ బాధ్యతలు స్వీకరణ

**నవతెలంగాణ-బోధన్**

బోధన్ మున్సిపల్ కమిషనర్‌గా శంకర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. బోధన్ మున్సిపాలిటీలో కమిషనర్‌గా విధులు నిర్వహించిన వెంకట్ నారాయణ నెల రోజులపాటు సెలవుపై వెళ్లడంతో ఇంచార్జ్ కమిషనర్‌గా శంకర్‌ను అధికారులు నియమించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణంలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టాలని, లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీరు నిలవకుండా నిరంతరం సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆయన మున్సిపల్ అధికారులను ఆదేశించారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న శంకర్

## రుణమాఫీ సంబురాల్లో ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు

**నవతెలంగాణ-రామారెడ్డి**

తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకొని మొదటి విడత రైతు రుణమాఫీ చేయటంతో మూడు రోజులు రుణమాఫీ సంబరాలు నిర్వహిస్తుండగా రెండవ రోజు శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సంబరాల్లో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొన్నారు. శ్రీ కాలభైరవ స్వామి ఆలయాన్ని దర్శించుకోగా, ఆలయ పూజారులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ శాలువాతో సన్మానించి, స్వామివారి జ్ఞాపికను, తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ర్యాలీగా బయలుదేరారు. ఎక్కడ కూడా రైతులను ఉద్దేశించి మాట్లాడకపోవడంతో రైతులు నిరాశపడ్డారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు గొల్లపల్లి లక్ష్మాగౌడ్, సొసైటీ చైర్మన్ సదాశివరెడ్డి, వైస్ చైర్మన్ అమ్ముల పశుపతి, కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ గౌడ్, కందూరి లింబాద్రి, తూర్పు రాజు, నామాల రవి, ప్రసాద్, పరశురాం, బిపేట నర్సింలు, తూర్పు సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.



సంబురాల్లో ఎడ్లబండిపై ఎమ్మెల్యే

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి

**నవతెలంగాణ-రెంజల్**

రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల రుణమాఫీపై ప్రత్యేక దృష్టి సారించిందని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మండలంలోని సామియా గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన షాదీ ముబారక్ చెక్కుల పంపిణీకి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలలో భాగంగా రుణమాఫీపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన పేర్కొన్నారు. రైతు బాంధవుడు సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతి రైతు తమ ప్రభుత్వ హయాంలో ఎలాంటి కష్టాలు పడకూడదన్న ఉద్దేశ్యంతో రైతు రుణమాఫీ ప్రకటించిందని తెలిపారు. తెలంగాణలో ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. ప్రత్యేకంగా విద్యా వ్యవస్థను పటిష్ట పరచాలన్న ఉద్దేశంతో ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రత్యేక నిధులను కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఉపాధ్యాయుల కొరత లేకుండా డిప్యూటేషన్ పద్ధతిలో నియమించాలని అధికారులను ఆదేశించారు. రాబోవు కాలంలో నిజాంషుగర్స్ ఫ్యాక్టరీని సైతం పునరుద్ధరించే దిశలో తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. యువతకు తమ అర్హతలను బట్టి ఉద్యోగాలను ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఆర్డీవో రాజేశ్వర్, ఎసిపి శ్రీనివాస్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, స్థానిక నాయకులు మోబిన్‌ఖాన్, మాజీ జెడ్పిటిసి నాగభూషణంరెడ్డి, జావేద్, సాయిరెడ్డి, సుంచు రాములు, ధనుంజయ్, సాయిబాబా గౌడ్, సురేందర్ గౌడ్, గంగాకృష్ణ, జియాసోద్దీన్, శనిగరం సాయిరెడ్డి, ఎమ్మెస్ రమేష్ కుమార్, గైని గంగాధర్, ఇందిరా దేవి, ప్రజా ప్రతినిధులు యువజన నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

## ఘనంగా వనమహోత్సవం

**నవతెలంగాణ-బోధన్**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని బోధన్ పట్టణంలోని తట్టికోట హైస్కూల్లో లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు మొక్కలు నాటి వనమహోత్సవం నిర్వహించారు. అనంతరం లయన్స్ క్లబ్ ప్రతినిధులు పావులూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రతి ఇంటి వద్ద, ప్రతి ఖాళీ స్థలంలో అందరూ సామాజిక బాధ్యతను గుర్తెరిగి మొక్కలు నాటాలని సూచించారు. విద్యార్థులకు నోటుబుక్కులు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాఠశాల హెచ్‌ఎం కిషోర్ కుమార్, లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ ప్రతినిధులు లంక జెరూష, సెక్రెటరీ అనిల్, రీజియన్ చైర్పర్సన్ పల్లెంపాటి శ్రీధర్, జోన్ చైర్‌పర్సన్ లంకా రవి, క్లబ్ సభ్యులు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

**ఆర్టీఏ శాఖ ఆధ్వర్యంలో..**

సాలురా మండలం సమీపంలోని చెక్‌పోస్ట్ వద్ద ఆర్టిఏ శాఖ అధికారులు శుక్రవారం వనమహోత్సవం భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ పండరి, ఆర్టిఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచే

- నవతెలంగాణ కథనానికి స్పందన

**నవతెలంగాణ-నసురుల్లాబాద్**

జనసంచారం ఉన్నచోట విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండడంతో మూడు ఆవులు మృతి చెందాయి. దీంతో నవతెలంగాణ పత్రికలో గురువారం జనసంచారంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ అనే శీర్షికతో వార్త ప్రచురితమైంది. విద్యుత్ అధికారుల ఆదేశాల మేరకు సాయిబాబా కళ్యాణ మండపం నిర్వాకులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేశారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్ పక్క నుంచి నాచుపల్లికి వెళ్లే రహదారి ఉండడం, పక్కనుండే కళ్యాణం మండపానికి వెళ్లే దారి ఉండడంతో జనాలు సంచరించే ప్రదేశంలో ట్రాన్స్ ఫార్మర్ ఉండడంతో, ఆవులు మృతి చెందడంతో ప్రజలు ఆందోళనలకు గురయ్యారు. ఈ ఘటనను దృష్టిలో ఉంచుకొని మండపం నిర్వాహకులు అటు వైపు పశువులు, మనుషులు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వైపు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అలాగే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కోసం గద్దె నిర్మించారు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను త్వరలో నిర్మించిన గద్దెపై ఏర్పాటు చేస్తామని మండపం నిర్వాహకులు తెలిపారు.



ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూరా ఏర్పాటు చేసిన కంచె

## ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా బొగ్గుల రవీందర్



**నవతెలంగాణ-బోధన్**

బోధన్‌లోని సీనియర్ సివిల్ జడ్జి, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులలో ప్రభుత్వం తరపున కేసులు వాదించడం కోసం సహాయ ప్రభుత్వ న్యాయవాదిగా బోధన్ రాకాసిపేటకు చెందిన సీనియర్ న్యాయవాది బోగ్గుల రవీందర్‌ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉద్యోగ బాధ్యతల్లో భాగంగా రవీందర్ బోధన్‌లో గల సీనియర్, జూనియర్ సివిల్ జడ్జిల కోర్టులో ప్రభుత్వం తరపున కేసులను వాదించవలసి ఉంటుంది. ప్రభుత్వం న్యాయవాదిగా నియామకం పొందిన రవీందర్ 1992 నుండి న్యాయవాద వృత్తిని కొనసాగిస్తున్నారు. సమాజ సేవలో భాగంగా ఆయన పలు సంవత్సరాలుగా రాజకీయ పార్టీలలో చురుకుగా వ్యవహరించారు. బోధన్ పట్టణ మున్నూరు కాపు సంఘం కోశాధికారిగా వ్యవహరించడంతో పాటు రాకాసిపేట తర్ప మున్నూరు కాపు సంఘం ముఖ్య నాయకులుగా గుర్తింపు పొందారు. రవీందర్ సహాయ ప్రభుత్వ న్యాయవాదిగా బాధ్యతలు చెపట్టడం పట్ల బోధన్ బార్ అసోసియేషన్‌కు చెందిన సీనియర్, జూనియర్ న్యాయవాదులు, మిత్రులు హర్షం వ్యక్తం చేశారు. ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ తనను ప్రభుత్వ న్యాయవాదిగా నిమించటానికి సహకరించిన బోధన్ శాసన సభ్యులు పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## కాటేపల్లిలో రుణమాఫీ సంబురాలు

**నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్**

మండలంలోని కాటేపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ శుక్రవారం సంబురాలు నిర్వహించారు. ముందుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జుక్కల్ శాసన సభ్యులు తోట లక్ష్మి కాంతారావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మల్లప్ప పటేల్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతు రుణ మాఫీ చేసినందుకు చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. మల్లప్ప పటేల్, మొయినొద్దీన్ పటేల్, మొగుల గౌడ్, గంగాగౌడ్, హన్మండ్లు, సాయిలు, శంకర్ పాల్గొన్నారు.



చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

## పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా దుర్గాప్రసాద్

**నవతెలంగాణ-నసురుల్లాబాద్**

పీఆర్‌టీయూ బీర్కూర్ మండల పరిధి సర్వసభ్య సమావేశం గురువారం సాయంత్రం బీర్కూర్ మండల కేంద్రంలో నిర్వహించారు. పిఆర్టియు మండల కార్యవర్గం ఎన్నిక నిర్వహించాలని తీర్మానం చేశారు. ఈ ఎన్నికకు ఎన్నికల పరిశీలికులుగా పిఆర్టియు జిల్లా అధ్యక్షులు దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుశాల్ అధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎన్నిక చేపట్టారు. గౌరవ అధ్యక్షుడిగా వి.దుర్గాప్రసాద్, కార్యదర్శిగా వై.నాగరాజ్, అసోసియేట్ అధ్యక్షుడిగా సయ్యద్ హాజీ, ఉపాధ్యక్షురాలుగా సుమలత, కార్యదర్శిగా ఎస్.రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ అధ్యక్షులను సభ్యులను పిఆర్టియు సభ్యులు జిల్లా కమిటీ అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

## కాచాపూర్‌లో తైబజార్ వేలం

**నవతెలంగాణ-భిక్కనూర్**

మండలంలోని కాచాపూర్ గ్రామంలో తైబజార్‌ను శుక్రవారం వేలం వేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ ప్రత్యేక అధికారి శివప్రసాద్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. అలాగే గ్రామస్తులు గ్రామంలోని సమస్యలు గ్రామ ప్రత్యేక అధికారి దష్టికి తీసుకురాగా.. సమస్య పరిష్కరిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్, సొసైటీ చైర్మన్ కష్ణగౌడ్, మాజీ ఎంపీపీ గాల్‌రెడ్డి, సుదర్శన్, పంచాయతీ కార్యదర్శి మౌనిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



వేలంలో పాల్గొన్న పలువురు

## సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- మండల ప్రత్యేక అధికారి రాజు

**నవతెలంగాణ-లింగంపేట్**

ఇంటింటా జ్వరం సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి రాజు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఆస్పత్రి చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బంది, ఆశావర్కర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. మండల కేంద్రంలో విష జ్వరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తం చేసేందుకు జ్వరం లార్వా సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఆయన వెంట వైద్యాధికారి హిమబిందు, ఎమ్మార్వో నరేందర్, ఎంపీడీవో నరేష్, ఏపిఎం శ్రీనివాస్, వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు తదితరులున్నారు.

## ప్రజాపాలన సేవకేంద్రం తనిఖీ

నవతెలంగాణ-నందిపేట్



ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ అంకిత్ శుక్రవారం తనిఖీ చేశారు. అనంతరం నందిపేట్ శివారులో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వన మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. తరువాత ఆంధ్రా నగర్ గ్రామంలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, పాఠశాల, పల్లె ప్రకృతి వనం పరిశీలించారు. తరువాత శాపూర్ గ్రామంలో సంపద వనాలను పరిశీలించారు. తరువాత వన్నెల్ కే గ్రామంలో బృహత్ పల్లె ప్రకృతి వనం ఆరోగ్య కేంద్రంతో పాటు గ్రామ పంచాయతీ కార్యాలయాలను తనిఖీ చేశారు.

## ఫిల్టర్ వాటర్ అందజేయాలి

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి



వాటర్ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ప్రజలకు మంచి ఫిల్టర్ వాటర్ అందజేయాలని నిజామాబాద్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మండలంలోని అర్గుల్ గ్రామంలో గల మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం ఆయన సందర్శించి తనిఖీ చేశారు. వాటర్ ప్లాంట్ లో గల అన్ని విభాగాలు సందర్శిస్తూ వాటర్ ఏవిధంగా వస్తున్నాయి.. ఎన్ని గ్రామాలకు వెళ్తున్నాయి.. ఏ విధంగా ఫిల్టర్ చేస్తున్నారు అని తెలుసుకున్నారు. వాటర్ సప్లై లో ఎటువంటి ఆటంకం కలగకుండా నీటిని అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## డీఈవో అక్రమాలపై చర్యలు చేపట్టాలి : డీటీఎఫ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లలో ఉన్నతాధికారుల నుండి వచ్చిన లిస్టులను టాంపరింగ్ చేసి అనేక అక్రమాలకు, అవినీతికి పాల్పడ్డ నిజామాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి దుర్గాప్రసాద్‌పై వెంటనే విచారణ జరిపించి తగు చర్యలు చేపట్టాలని డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సోమయ్య, టి.లింగారెడ్డి డిమాండ్ చేస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నిజామాబాద్ జిల్లాలో ఉపాధ్యాయుల ప్రమోషన్ల సీనియారిటీ లిస్టుల్లో తప్పుడు విధానాలు పాటించడం, ప్రమోషన్ల కోసం వెబ్ ఆప్షన్ ఇచ్చిన తర్వాత విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయం నుండి సీనియారిటీ ప్రకారం ప్రమోషన్లు, పోస్టింగ్‌లు ఇస్తూ నిజామాబాద్ జిల్లాకు పంపించిన లిస్టును నిజామాబాద్ డీఈవో తారుమారు చేస్తూ అనేక అక్రమాలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. సీనియర్‌ను కాదని, జూనియర్ కు ప్రమోషన్ ఇవ్వడం, వెబ్ ఆప్షన్‌కి భిన్నంగా పాఠశాలలు కేటాయింపు, ఉన్నతాధికారులు లిస్టును ఇష్టానుసారంగా మార్చడం వంటి అనేక అక్రమాలకు పాల్పడ్డారని తెలిపారు. ఈ విషయమై డిటిఎఫ్ నిజామాబాద్ జిల్లా శాఖ ప్రాతినిధ్యం చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేని కారణంగానే డీఈవోపై విచారణ జరిపించి తగు చర్యలు చేపట్టాలని జులై 1న విద్యాశాఖ డైరెక్టర్‌కి ప్రాతినిధ్యం చేశామని తెలిపారు. కానీ ఇప్పటివరకు నిజామాబాద్ డీఈవోపై ఎలాంటి విచారణ గాని, చర్యలు గాని చేపట్టడం జరగలేదని తెలిపారు. నిజామాబాద్ డీఈవో తన అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకే, సిసిఏ నిబంధనలకు విరుద్ధంగా డిటిఎఫ్ బాధ్యులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బహిరంగ పత్రికా ప్రకటన చేయడం జరిగిందని తెలిపారు. కావున ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు నిజామాబాద్ డీఈవో అక్రమాలపై విచారణ జరిపించి తగు చర్యలు చేపట్టాలని, డిటిఎఫ్ బాధ్యులపై పోలీస్ స్టేషన్‌లో పెట్టిన తప్పుడు కేసు ఉపసంహరణకై కూడా చర్యలు చేపట్టాలని కోరారు.

## కాంట్రాక్టు పద్ధతిలో దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి ఆంధ్రయ్య, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారిని గంగమణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాలయంలో పని చేసేందుకు (నాన్ టీచింగ్) సిబ్బంది, అసిస్టెంట్ కుక్, స్వీపర్ పోస్టులు ఖాళీ ఉన్నట్లు వారు పేర్కొన్నారు. 7వ తరగతి అర్హత, అనుభవం ఉన్నవారు ఆసక్తి ఉంటే తగిన ధ్రువపత్రాలతో ఈనెల 21 నుండి 25 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వేతనం నెలకు రూ. 9750 అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని ప్రకటనలో కోరారు.

## వర్షాలకు కూలిపోయిన మట్టి గోడ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం సార్గమ్మ గుడి వద్ద మట్టి గోడ కూలిపోయింది. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు బాగా నానిన మట్టి కూడా గురువారం రాత్రి మరో మారు కురిసిన వర్షానికి మట్టి గోడ కూలి రోడ్డు మీద కాలనీ లోపలికి వెళ్లే సిమెంట్ రోడ్డుపై పడింది. అయితే మట్టి గోడ వర్షానికి కూలి సిమెంట్ రోడ్డుపై పడడంతో కాలనీవాసులు ఆ రోడ్డు గుండా రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. సిమెంటు రోడ్డుపై మట్టి కూడా కూలి పడిందన్న విషయం తెలిసినప్పటికిని గ్రామ పంచాయతీ సిబ్బంది పట్టించుకోకపోవడం పట్ల కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి కూలిపడ్డ గోడ మట్టిని, ఇటుకలు శుభ్రం చేయించాలని కోరుతున్నారు.

## షార్ట్ మెమోలు, టీసీలు తీసుకువెళ్లాలి

- ఓపెన్ స్కూల్ సెంటర్ కోఆర్డినేటర్ సాయన్న

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సముదాయంలో ఉన్న ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా 2023-2024 విద్యా సంవత్సరంలో 10వ తరగతి, ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు షార్ట్ మెమోలు, టీసీలు తీసుకువెళ్లాలని ఓపెన్ స్కూల్ సెంటర్ కోఆర్డినేటర్ సాయన్న శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. షార్ట్ మెమోలు, టిసి లు అధ్యయన కేంద్రంలో ఉన్నాయని, ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు వాటిని తీసుకువెళ్లవచ్చని తెలిపారు. కమ్మర్ పల్లి అధ్యయన కేంద్రాన్ని మారుమూల ప్రజల సౌకర్యార్థం కొనసాగిస్తున్నామని తెలియచేశారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి


- ఎంవీఐ వివేకానంద్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వివేకానంద్ రెడ్డి అన్నారు. పట్టణం లోని ఆర్‌టిఓ కార్యాలయంలో శుక్రవారం పట్టణానికి చెందిన సామాజిక సేవకులు పట్వారీ తులసి ఎంవీఐని మర్యాదపూర్వకంగా కలిసి పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మొక్కను అందజేసి గ్రీన్ చాలెంజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరితో ఇంటి ఆవరణలో మొక్కలు నాటి గ్రీన్ చాలెంజ్ చాలా తెలపాలని కోరారు. కార్యక్రమంలో విద్య గోపికృష్ణ, జర్నలిస్ట్ కాలనీ అధ్యక్షులు సుంకే శ్రీనివాస్, పట్వారీ జైత్ర , నరీన్ , ఆర్టీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖోఖో జాతీయ క్రీడాకారుడు చౌహాన్ శ్రీనివాస్ ఫిజికల్ డైరెక్టర్‌గా ఎంపిక

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



నియామకపత్రాన్ని అందుకుంటున్న చౌహాన్ శ్రీనివాస్

ఇటీవల వెలువడిన తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ సొసైటీ ఫిజికల్ డైరెక్టర్ ఫలితాల్లో ఫతేపూర్ గ్రామానికి చెందిన సీనియర్ ఖో ఖో క్రీడాకారుడు చౌహాన్ శ్రీనివాస్ ఎంపికయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ నిజామాబాద్ బాయ్స్ 2 లో జాయిన్ అయినట్టు నిజామాబాద్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు విద్యాసాగర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఎన్నో జాతీయస్థాయి ఖో ఖో క్రీడల్లో పాల్గొని తెలంగాణ జట్టుకు గోల్డ్ మెడల్ అందించిన క్రీడాకారుడు చౌహన్ శ్రీనివాసు పీడీగా ఉద్యోగం సాధించడంపట్ల జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు టీ.విద్యాసాగర్ రెడ్డి, జిల్లా కబడ్డీ సంఘం ఉపాధ్యక్షులు శ్రావణ్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం కోశాధికారి ఎం రాజేందర్, వ్యాయమ ఉపాధ్యాయులు జక్క రాజేశ్వర్, వ్యాయమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, సీనియర్ ఖో ఖో క్రీడాకారులు అభినందించారు.

# కార్యకర్తలకు అండగా ఉంటాం

- బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి
- కార్పొరేషన్ చైర్మన్లకు సన్మానం

నవతెలంగాణ-భీంగల్

కాంగ్రెస్ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉండి కాపాడుకుంటామని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం భీంగల్ పట్టణ కేంద్రంలోని సహస్ర ఫంక్షన్ హాల్‌లో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌లుగా పదవి చేపట్టిన ఈరవత్రి అనిల్, మానాల మోహన్ రెడ్డి, అన్వేష్ రెడ్డి, తాహెర్ బిన్ హందాన్ లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ విద్య వైద్య వ్యవసాయ రంగాలను నిర్వీర్యం చేస్తూ కేవలం దోచుకోవడమే పనిగా పెట్టుకున్నాడని దుయ్యబట్టారు. ప్రజలు సొంత భూమిపై లోన్ తీసుకోకుండా ధరణితో మోసం చేశారని, కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు మేలు చేసే విధంగా రుణమాఫీ చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం జిల్లాలో 44,600 కుటుంబాలకు లక్ష లోపు రుణమాఫీ చేశారని తెలిపారు. ఆగస్టు 15 వరకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని అన్నారు. రైతులకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విదగంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన అన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారికీ గుర్తింపు ఉంటుందని, వారికి పదవులు దక్కే విదంగా చూస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 60 సంవత్సరాల్లో దేశాన్ని అభివృద్ధి చేస్తే బీజేపీ దేశాన్ని అడుగునకు తొక్కేస్తుందన్నారు. నియోజకవర్గానికి మూడు రాష్ట్ర పదవులు వచ్చినందుకు అన్ని స్థానిక సంస్థల్లో విజయం సాధించాలని, అందరు బాధ్యతతో కలిసి పని చేయాలనీ ఆయన అన్నారు.

ఈ సందర్భంగా ఖనిజాభివృద్ధి చైర్మన్ ఈరావత్రి అనిల్ మాట్లాడుతూ 10 సంవత్సరాలు అధికారంలో లేకున్నా కార్యకర్తలు పడ్డ కష్టాలను మేము చూశామని, ఎన్ని అవకాశాలు వచ్చిన పార్టీ వదలని నేత సుదర్శన్ రెడ్డి అని అన్నారు. కార్యకర్తల రుణం తీర్చుకుంటానని అన్నారు.



ఈరవత్రి అనిల్, మానామోహన్‌రెడ్డి, అన్వేష్‌రెడ్డి, తాహెరెబిన్ హందాన్, ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని సన్మానించిన నాయకులు

అనంతరం రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ సుదర్శన్ రెడ్డి వల్ల నా జీవితమే రాజకీయంగా మలుపు తిరిగిందని, నాకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా నాకు అవకాశం ఇచ్చారని, నేను చేసిన ప్రతి పోరాటం లో అండదండగ ఉండి సహకారం అందించారని తెలిపారు.గ్రామ గ్రామాన రైతు రుణమాఫీ గురించి తెలపాలని అన్నారు. అంతకుముందు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు

కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి, గొర్త రాజేందర్, నిజామాబాద్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు, భీమ్గల మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి, బాల్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, మెండోర ముత్యం రెడ్డి, కమ్మర్‌పల్లి సుంకెట రవి, వేల్పూరు నర్సారెడ్డి, ఏర్గట్ల దేవరెడ్డి, మోర్తాడ్ రాములు, ముప్కాల్ ముత్యం రెడ్డి, రుద్రంగి మండల కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అడెం గంగా ప్రసాద్, అన్ని విభాగాల అధ్యక్షులు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అదనపు ప్రభుత్వ న్యాయవాదికి సన్మానం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది సరసం చిన్నారెడ్డి అదనపు ప్రభుత్వ న్యాయవాదిగా నూతనంగా నియమితులైనందునకు హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు ఇటీవలే ఆర్మూర్ న్యాయస్థానం పరిధిలో గల న్యాయ స్థానాలకు సీనియర్ న్యాయవాది సరసం చిన్నారెడ్డిని అదనపు ప్రభుత్వ న్యాయవాదిగా ప్రభుత్వం నియమించింది. దీంతో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తులు ప్రజల సమక్షంలో పూలమాల, శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తనను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులకు, కార్యకర్తలకు సరసం చిన్నారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ముల రవీందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా డెలిగేట్ తక్కురి దేవేందర్, కిసాన్ కేత్ మండల అధ్యక్షులు బోనగిరి భాస్కర్, నాయకులు పత్రి రవి, చిలుకూరి నవీన్, తక్కురి శేఖర్, బద్దం గంగారెడ్డి, బండి ఆంజనేయులు, బైండ్ల శ్రీనివాస్, మారుపాక నరేష్, బద్దం సుభాష్, రాజేందర్, బద్దం తిరుపతి, అవారి సతీష్, తదితరులు పాల్గొన్నారు.



న్యాయవాదిని సన్మానిస్తున్న నాయకులు

## స్నేహ సొసైటీలో బోనాల పండుగ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని మారుతి నగర్‌లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్నేహ టార్గెటెడ్ ఇంటర్వెన్షన్, హెచ్ఐవి నివారణ కార్యక్రమం ఆధ్వర్యంలో శుక్రవారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దిశ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ సుధాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్నేహ సొసైటీ జిల్లాలో హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణకు కృషి చేస్తుందని అన్నారు. మహిళ సెక్స్ వర్కర్స్, స్వలింగ సంపర్కులు, ట్రాన్స్ జెండర్‌లతో పని చేస్తూ ఆషాడ మాసంలో అమ్మవారికి బోనాలు తీయడం జరుగుతుందని తెలిపారు. బోనాల ఊరేగింపు మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ నుండి గౌతమ్ నగర్ లోని మైసమ్మ గుడి వరకు కొనసాగుతుందని తెలియజేశారు. ఈ బోనాలను ట్రాన్స్ జెండర్లు వంశీ ప్రియ, రక్షా, సుచిత్ర, శివసత్తులో నరహరి, హర్షిత్, మహతి లు బోనాలు ఎత్తి ఊరేగింపుగా వెళ్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ సిద్దయ్య, ప్రిన్సిపల్ జ్యోతి, ప్రోగ్రాం మేనేజర్ మొహిజ్ అహ్మద్, ఎం ఎస్ ఈ విజయ్, జి ఎస్ ఎం మౌనిక, కౌన్సిలర్ అన్విత, అవుట్ రిచ్ వర్కర్లు, మహిళా సెక్స్ వర్కర్లు, స్వలింగ సంపర్కులు పాల్గొన్నారు. వీరితోపాటు మానసిక వికలాంగుల పాఠశాల విద్యార్థులు సిబ్బంది, అందుల పాఠశాల విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.



బోనాలతో వెళ్తున్న సిబ్బంది, విద్యార్థులు

# వీధి కుక్కల నియంత్రణకు కృషి చేస్తాం

- మేయర్ దండు నీతూ కిరణ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని డిఆర్సి సెంటర్లో ఏర్పాటు చేసిన వీధి కుక్కల నియంత్రణ కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్, మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సుపరిండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్, వెటర్నరీ డాక్టర్ తో కలిసి మేయర్ శుక్రవారం సందర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు గురి చేస్తున్న వీధి కుక్కల స్వైర విహారాన్ని నగర ప్రజల పైన పడకుండా ఉండడానికి నగరంలో ఐదు సంవత్సరాలుగా వీధి కుక్కల నియంత్రణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి వీధి కుక్కలను సంతానం కలగకుండా ఆపరేషన్ చేసి కుక్కల నియంత్రణకు కృషి చేస్తున్నామని నగర మేయర్ దండు నీతూ కిరణ్ తెలిపారు. చిన్న పిల్లలను చీకటి సమయాల్లో ఒంటరిగా బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు చూడాలని అన్నారు. ఎవరైనా ప్రమాదవశాత్తు కుక్కకాటుకు గురైతే స్థానిక జనరల్ ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, చికిత్సలు తీసుకోవాలని తెలిపారు. వీధి కుక్కల నియంత్రణకు రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వీధిలో సంచరించే కుక్కలను మున్సిపల్ సిబ్బంది పట్టుకొచ్చి ఆపరేషన్లు చేసే విధంగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. వీధి కుక్కల బెడద సమస్య ఉన్నట్లయితే మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 08462 220234 కు సమాచారం అందించినట్లయితే వెంటనే ప్రత్యేక బృందం వారు వచ్చి కుక్కలను తీసుకెళ్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్, ఇన్చార్జ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ సాజిద్ అలీ ఇన్స్పెక్టర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మేయర్ నీతు కిరణ్

నిజామాబాద్ నగరంలోని 20వ డివిజన్ డివిజన్లో శుక్రవారం నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ శాస్త్రి నగర్ లాల్ బహదూర్ శాస్త్రి పార్కును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం 20వ డివిజన్ న్యూ బ్యాంక్ కాలనీలో పార్క్ ప్రహరీ గోడ, డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ న్యాలం రాజు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులకు మీసేవకేంద్రాల్లో ప్రాధాన్యతనివ్వాలి

- పీడికి వినతి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

జిల్లాలోని అర్హులైన నిరుద్యోగ దివ్యాంగులను గుర్తించి మీసేవ కేంద్రాలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ శుక్రవారం డీఆర్‌డిఎ డిఆర్‌డిఓ పిడి సాయగౌడ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాలో ఎంతోమంది దివ్యాంగులు ఎన్నోఉన్నత చదువులు చదివి కూడా ఉపాధి లేకుండా పోయిందన్నారు. కొన్ని ఏళ్ల నుండి ఎక్కడ కూడా బ్యాక్ లాక్ పోస్టులు గత ప్రభుత్వాలు భర్తీ చేయకపోవడం వల్ల కనీసం స్వయం ఉపాధి కొరకు రుణాలు కూడా ఇవ్వలేదని తెలిపారు. గత ప్రభుత్వం 2008, 2009లో దాదాపు స్త్రీ, పురుషులను కలుపుకొని 60 నుండి 70 మంది దివ్యాంగులకు ఉపాధికోసం డిచ్‌పల్లి మండల కేంద్రంలోని ఘన్పూర్ శివారులోని సాంకేతిక శిక్షణ కేంద్రంలో శిక్షణ ఇప్పించారని తెలిపారు. కానీ ఇంతవరకు వారిని గుర్తించకపోగా కనీసం వారు శిక్షణ ఉత్తీర్ణత పొందిన సర్టిఫికెట్లు ఇంతవరకు ఇవ్వలేదని వివరించారు. ప్రభుత్వం అర్హులైన వారిని గుర్తించి వారికి ఉపాధి కల్పించాలని కోరారు. 40 రకాల సేవలు అందించడానికి గ్రామ సంఘాల ద్వారా మీ సేవ కేంద్రాలకు నిర్వహించుకోవడానికి స్త్రీ నిధి నుండి 2.5 లక్షల రుణాన్ని కూడా ప్రభుత్వమే ఇస్తుందని ప్రకటించిందన్నారు. తక్షణమే జిల్లాలోని అర్హులైన నిరుద్యోగ దివ్యాంగులను గుర్తించి మీసేవ కేంద్రాల్లో మొదటి ప్రాధాన్యత కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్య వంశీ, హెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు బీరప్ప జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఏడిఏ విజయలక్ష్మి

నవతెలంగాణ-ఆర్మూర్



ప్రభుత్వ ఆదేశానుసారం బాల్కొండ, ఆర్మూర్ నియోజక వర్గాల్లోని వివిధ మండలాల్లో లక్ష రూపాయల వరకు ఉన్న రైతులకు రుణమాఫీ పొందినట్లు సహాయ వ్యవసాయ సంచాలకులు ఏడిఏ విజయలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజక వర్గంలోని మాక్లూర్ మండలంలో 2233, నందిపేట్ మండలంలో 2064, ఆర్మూర్ లో 1439, బాల్కొండ నియోజకవర్గంలోని ఏర్గట్ల 592, వేల్పూర్ 1021, ముప్కల్ 452, మోర్తాడ్ 719, మెండోరా549, కమ్మర్ పెల్లి 1270,భీంగల్ 1839 బాల్కొండ 678 రైతులు రుణమాఫీ పొందినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. పోలీస్, వ్యవసాయ శాఖ భాగాలతో సంయుక్తంగా దాడులు సైతం నిర్వహించినట్టు, నకిలీ, కల్తీ విత్తనాలు విక్రయించిన వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## 27న జిల్లా భూ సదస్సును జయప్రదం చేయండి

- బిఎల్‌పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలకు పట్టాలు, స్వంత స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయల రుణం సహాయం అందించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27న భూ సదస్సును నిర్వహిస్తున్నట్లు బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ పిలుపునిచ్చారు. శుక్రవారం బహుజన లెఫ్ట్ పార్టీ బిఎల్‌పి జిల్లా కార్యాలయంలో జరిగిన బీఎల్‌పి జిల్లా కమిటి సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం కేసీఆర్ ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం, సాగు భూములకు పట్టాలు ఇస్తామని వాగ్దానం చేసి తెలంగాణ సమాజాన్ని మోసం చేశారని విమర్శించారు. 2023లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానం ప్రకారం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, పేదల స్వాధీనంలో ఉన్న ఇళ్ల స్థలాలకు పట్టాలు మంజూరు చేసి, స్వంత స్థలం ఉన్న వారికి ఐదు లక్షల రూపాయల రుణం సహాయం అందించాలని డిమాండ్ చేశారు. భూమిలేని పేదలకు ఐదెకరాల భూమి పంపిణీ చేయాలని కోరారు. గిరిజనులు సాగుచేస్తున్న భూములకు పట్టాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 27న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లా భూ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, వక్తలుగా బిఎల్ఎఫ్ చైర్మన్ నల్లా సూర్యప్రకాష్, ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా నాయకులు సబ్బని లత, అబ్బగోని అశోక గౌడ్, నగర అధ్యక్షులు ఎం.అజయ్, జిల్లా నాయకులు బి.జగదీష్, తిట్టె రాజు, దండు జ్యోతి, చంద్రా గౌడ్ పాల్గొన్నారు.

## కటాఫ్ తేదీని తొలగించి జీవన భృతి ఇవ్వాలి

- సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర సెక్రెట్రియల్ సభ్యులు వి.ప్రభాకర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

బీడీ కార్మికులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా, ఫిబ్రవరి 28, 2014 కటాఫ్ తేదీని తొలగించి చేయూత పథకం ద్వారా ప్రతినెల రూ.4016 అందించాలని కోరుతూ తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర సెక్రెటియల్ సభ్యులు వి. ప్రభాకర్ మాట్లాడుతూ.బీడీ కార్మికులు తాసిల్దార్ ఆంజనేయులు ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. నిజామాబాద్ జిల్లాలోగల అన్ని బీడీ ఫ్యాక్టరీలలో నెలకు ఐదు రోజుల నుండి పది రోజుల వరకు పని కల్పిస్తున్నారన్నారు. బీడీలు చేస్తే వచ్చే డబ్బులతో కుటుంబాలు దినదిన గండంగా గడుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్పత్తి పెంచడానికి కార్మికులకు చేతినిండా పని ఇవ్వాలని అనేక ఆందోళన చేసిన ఫలితం మాత్రం శూన్యమని పేర్కొన్నారు. బీడీ రంగంలో పని చేస్తున్న బీడీలు చుట్టే కార్మికులకు, బట్టి వాలా, గంప వాలా, ప్యాకింగ్, కమిషన్ దారులకు, ఉద్యోగులందరికీ జీవనభృతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులంతా వ్యక్తిగతంగా తమ వినతి పత్రాలను తహసిల్దార్ ద్వారా ముఖ్యమంత్రికి అందజేశారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షురాలు సత్తెక్క, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సారా సురేష్, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బి.దేవారం, మండల కార్యదర్శి బి.అశోక్, మోర్తాడ్ ఏరుగడ్ల మండలాల కార్యదర్శి జి.కిషన్, మండల పార్టీ నాయకులు బాలయ్య, రాధ, లక్ష్మి అశోక్, అరవింద్, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
శనివారం | జులై 20, 2024 | www.navatelangana.com



## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

**నవతెలంగాణ-మద్నూర్**

మండలంలోని మెనూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు బదిలీఅయ్యారు బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు అంజయ్య, భూమయ్య, మారుతి, శ్రీనివాస్‌ను ఆ గ్రామపెద్దలు వై గోవింద్ శాలువాలతో పూలమాలలతో శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గోవింద్ పటేల్, మాజీ సర్పంచ్ విఠల్ గురుజి, సాయగౌడ్, యోగగురు సంజు, ఉపాధ్యాయుల బందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

## మండల పరిషత్ కార్యాలయంలో చోరీ

**నవతెలంగాణ-లింగంపేట్**

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్లను గురువారం రాత్రి దొంగిలించారని ఎంపీడీవో నరేష్ తెలిపారు. రోజువారీగా మండల పరిషత్ కార్యాలయానికి సంబంధించి మెయిన్ గేట్‌కు తాళం వేసి ఉండగా.. దుండగులు పైనుంచి చొరబడి ఈ పంచాయతీ కంప్యూటర్ గది తాళాలు పగులగొట్టి అందులో నుంచి రెండు సిపిఎస్‌లు, ఒక మానిటర్, ప్రింటర్, మౌస్‌ను దొంగిలించుకుపోయారు. శుక్రవారం ఉదయం అటెండర్ మెయిన్ గేట్ తాళాలు తీసి కార్యాలయంలోకి వెళ్లగా ఈ పంచాయతీ గదికి చెందిన తలుపులు, తాళం పగులగొట్టి ఉండడంతో అనుమానం వచ్చి గదిలోకి వెళ్లి చూడగా సిపిఎస్‌ల మానిటర్ కనిపించలేదు. దీంతో పోలీసులకు సమాచారం అందించామని సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకొని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. సుమారు లక్ష రూపాయలకు పైగా విలువైన సామగ్రిని దుండగులు ఎత్తుకెళ్లారు.

# కొత్త భవనం.. తెరవనే తెరవరు

- మండల గ్రంథాలయానికి ఎప్పుడు తాళమే

**నవతెలంగాణ-నసురుల్లాబాద్**

ఉద్యోగాల కోసం పోటీపడుతున్న నిరుద్యోగ యువతకు జ్ఞానోదాయన్ని కల్గించే విజ్ఞాన బండారాలపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోంది. ఇందులో భాగంగా నసురుల్లాబాద్ మండల కేంద్రంలో గ్రంథాలయాల కోసం నూతన భవనం కావాలని మండల పరిధి యువకులు మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డికి పలుమార్లు వినతిపత్రం ఇవ్వడంతో స్పందించిన స్పీకర్ ఎస్డీఫ్ నిధులతో 2023లో 10లక్షల రూపాయలతో కొత్త భవనం నిర్మించారు.

అక్టోబర్ 2023లో గ్రంథాలయాన్ని ప్రారంభించారు. అలాగే జిల్లా గ్రంథాలయాల నుంచి కొంత సామగ్రి పుస్తకాలు వచ్చిన గత 10 మాసాల నుంచి గ్రంథాలయం తలుపులు తీసేవారు లేరు. 10 లక్షల రూపాయలతో గ్రామం మధ్యలో నూతన భవనం నిర్మించినప్పటికీ కనీసం గ్రంథాలయం తలుపులు తెరిచేవారు లేకపోవడంతో మండల స్థాయి యువకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త భవనం నిర్మించినా.. పుస్తకాలు, వార్త పత్రికలు గ్రంథాలయంలో లేకపోవడంతో నూతన గ్రంథాలయ భవనం ఉత్సాహ విగ్రహంలా మారిందని అంటున్నారు. జిల్లాలో గ్రంథపాలకులతో పాటు సిబ్బంది కొరత కారణంగా గ్రామీణ గ్రంథాలయాలు మూతపడుతున్నాయి. దీంతో గ్రంథ పఠనానికి అలవాటు పడిన మేధావులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**జిల్లాలో ఇద్దరే గ్రంథపాలకులు..**

జిల్లాలో సెంట్రల్ గ్రంథాలయంతో పాటు 18 శాఖ గ్రంథాలయాలు, 7గ్రామీణ గ్రంథాలయాలున్నాయి. కానీ జిల్లా వ్యాప్తంగా ఇద్దరు గ్రంథపాలకులు మాత్రమే ఉండటంతో వారి పర్యవేక్షణ కరువైంది. చాలా చోట్ల శాఖ గ్రంథాలయాలు రోజుల తరబడి మూసి ఉంటున్నాయి. అలాగే గ్రామీణ గ్రంథాలయాల్లో సిబ్బంది కొరతతో మూత పడుతున్నాయి. బీర్కూర్ మండల గ్రంథాలయం ఒకప్పుడు ఆదర్శం. నేడు భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో విలువైన పుస్తకాలకు చెదలు పడుతున్నాయి. నసురుల్లాబాద్ మండల గ్రంథాలయం మూతపడింది. దీంతో గ్రామంలోని నిరుద్యోగులు పుస్తక పఠనానికి దూరం అయ్యారు. ఇలా జిల్లా వ్యాప్తంగా గ్రంథపాలకులు, పార్ట్ టైం ఉద్యోగులు, వాచ్ మెన్ కొరతతో గ్రంథాలయాలు మూతపడుతున్నాయి. గ్రంథాలయంతోపాటు శాఖ గ్రంథాలయాల్లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్‌తో పాటు సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగాలకు సంబంధించిన అన్ని రకాల పోటీ పరీక్షల కోసం యువకులు పుస్తకాలతో పోటీ పడుతున్నారు. పోటీ పరీక్షల కోసం ప్రభుత్వం యువకులకు కావాల్సిన పుస్తకాలు, సిబ్బందిని ఏర్పాటు చెయ్యాలని మండల ప్రజలు కోరుతున్నారు.


తాళం వేసి ఉన్న గ్రంథాలయ భవనం

## రేపు దాశరథి 99వ జయంతి సభ

- హాజరుకానున్న గోరేటి వెంకన్న


మాట్లాడుతున్న సిర్ప లింగం

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

జూలై 21న ప్రజాకవి డాక్టర్ దాశరథి కృష్ణమాచార్య 99వ జయంతి సభను జయప్రదం చేయాలని జయంతి నిర్మాణ కమిటీ కన్వీనర్ సిర్ప లింగం కోరారు. నిజామాబాద్ నగరంలో టీఎన్జీవో భవన్‌లో ఉదయం 10:30 గంటలకు ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. ఈ మేరకు శుక్రవారం నిజామాబాద్ నగరంలో (దుబ్బ) ఇందూరు యువత ఆఫీసులో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. సభకు ముఖ్యఅతిథిగా ప్రజావాగ్గేయకారులు గోరేటి వెంకన్న హాజరవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా బాహు భాషా కవి సమ్మేళనము, సినిమా పాటలు సంగీత విభావరి దాశరథి గేయాలు, ఉంటాయని ఆయన తెలిపారు. కావున కవులు, కళాకారులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు. కవులు, కళాకారులకు గౌరవంగా సన్మానం ఉంటుందని ఆయన తెలిపారు. జయంతి సభ అనంతరం మధ్యాహ్నం అందరికీ భోజన వసతి కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో కవి దారం గంగాధర్, దాసు, సుధాకర్, చక్రపాణి, సాయిబాబా, శ్రీనివాస ఆర్య, చంద్రశేఖర్, రాధా కిషన్, గౌతమ్, సుజాత, కటారి రాములు తదితరులు పాల్గొన్నారు.

## '22 ప్యాకేజీ పనులు పూర్తిచేయండి'

**నవతెలంగాణ-సదాశివనగర్**

మండలంలోని భూంపల్లి గ్రామంలో శుక్రవారం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భూంపల్లి గ్రామ ప్రజలు కాళేశ్వరం 22వ ప్యాకేజీ పనులను ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పద్మాజివాడి సింగిల్ విండో చైర్మన్ మాట్లాడుతూ.. కాళేశ్వరం 22వ ప్యాకేజీ పనులు పూర్తిచేస్తే సదాశివనగర్ మండలం సస్యశ్యామలం అవుతుందని తెలిపారు. అలాగే గాంధారి మండలంలోని కరక్‌వాడి భూంపల్లి గ్రామాల మధ్య ఉన్న రోడ్డును నిర్మించాలని కోరారు. భూంపల్లి స్టేజి వద్ద అంబరీషుని గుట్టపైన శివాలయానికి రోడ్డు నిర్మించాలని కోరారు.

## బాధిత కుటుంబానికి చేయూత

**నవతెలంగాణ-భిక్కనూర్**

మండలంలోని కాచాపూర్ గ్రామంలో ఇటీవల కాలంలో మరణించిన బాధిత కుటుంబ సభ్యులకు షబ్బీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం, వంట సామన్లను పంపిణీ చేసినట్టు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నర్సింగరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు అశోక్, నరసింహారెడ్డి, స్వామి, రాజిరెడ్డి, అమతరావు, రవీందర్‌గౌడ్, లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

## లొంగన్‌లో ఆరుగురు పేకాటరాయుళ్లు అరెస్ట్

**నవతెలంగాణ-జుక్కల్**

మండలంలోని లొంగన్ గ్రామంలో ఆరుగురు పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసినట్టు బిచ్కుంద సిఐ నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు పక్కా సమాచారం మేరకు లొంగన్ గ్రామంలో గత కొంతకాలంగా పేకాట శిబిరం నడుస్తున్న సమాచారం మేరకు గురువారం సాయంకాలం జుక్కల్ పోలీసుల సహకారంతో నిర్మాణంలో ఉన్న ఎస్సీ కమ్యూనిటి హాల్‌లో పేకాటాడుతున్న ఆరుగురిని రెడ్‌హ్యాండేడ్‌గా పట్టుకుని, వారి వద్ద నుంచి రూ.41,890 5 సెల్‌ఫోన్‌లు, 3 బైకులు స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు.

## పలు గ్రామాలను సందర్శించిన ఎంపీడీవో

**నవతెలంగాణ-జుక్కల్**

మండలంలోని పలు గ్రామాలను జుక్కల్ ఎంపీడీవో శ్రీనివాస్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సావర్‌గావ్ తాండా, సావర్‌గావ్ గ్రామాలను సందర్శించారు. తాండాలోని ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థుల హాజరు పట్టికను చూశారు. పాఠశాల స్థితిగతులను, గదులను, మధ్యాహ్న భోజనం, ఏపీ పనులను పరిశీలించారు. పలు విషయాలను హెచ్ఎం రేచల్‌రాణిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం తాండా, గ్రామంలోని మురికి కాలువలను వెంటనే సఫాయి కార్మికులతో శుభ్రం చేయించాలని జీపీ కార్యదర్శి రవికి ఆదేశించడంతో వెంటనే శుభ్రంచేసే పనులను ప్రారంభించారు. తరువాత ఖండేభల్లూర్ జీపీ గ్రామాన్ని సందర్శించారు. డ్రైడే పాటించాలని సూచించారు.

## ఐవీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఉత్తమ రక్తదాతల, ప్రేరణకర్తల పురస్కారాలు

**నవతెలంగాణ-కామారెడ్డి**

ఇంటర్నేషనల్ వైష్ ఫెడరేషన్ (ఐవీఎఫ్) తెలంగాణ విభాగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ వేలాదిమంది ప్రాణాలను కాపాడుతున్న రక్తదాతలకు రాష్ట్రస్థాయి ఉత్తమ రక్తదాతల, ప్రేరణ కర్తల అవార్డుల కార్యక్రమాన్ని ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ టూరిజం కార్పొరేషన్ డెవలప్మెంట్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త సహకారంతో శనివారం ముషీరాబాద్‌లోని వైశ్య బాలుర హాస్టల్‌లో ఈ కార్యక్రమాన్ని ఉదయం 10 గంటల నుంచి నిర్వహించనున్నట్టు ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. రక్తదాతలను అభినందించాలనే మంచి ఉద్దేశంతో ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్, అనిల్‌కుమార్ యాదవ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరవుతారని పేర్కొన్నారు.

## చలో కమిషనరేట్‌కు తరలివెళ్లిన అంగన్‌వాడీలు


తరలివెళ్తున్న అంగన్‌వాడీలు

**నవతెలంగాణ-జుక్కల్**

కామారెడ్డి జిల్లాలోని ఐదు ప్రాజెక్ట్ పరిధిలోని అన్ని సెంటర్స్ బంద్ పెట్టి తమ డిమాండ్ల పరిష్కారం కొరకై సిఐటీయూ జిల్లా నాయకుడు సురేష్‌గొండ ఆధ్వర్యంలో అంగన్వాడీ ఐసిడిఎస్ కమిషనర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమానికి తరలివెళ్లారు. జిల్లాలోని దోమకొండ, కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, మద్నూర్, ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ టీచర్స్‌కు అండ్ హెల్పర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని అన్నారు. తదితర 20 డిమాండ్ల పరిష్కారానికై హైదరాబాద్ తరలివెళ్లినట్టు తెలిపారు.

## ఆలయంలో ప్రత్యేక పూజలు

**నవతెలంగాణ-భిక్కనూర్**

భిక్కనూర్ పట్టణంలోని సంతోషిమాత ఆలయంలో శుక్రవారం శాకాంబరి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వన్ టౌన్ పరిధిలో ఇప్పటి వరకు సుమారు 500 సెల్‌ఫోన్‌లు రికవరీ

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

నిజామాబాద్ టౌన్ వన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులకు శుక్రవారం 15 మొబైల్ ను సి ఈ ఐ ఆర్ పోర్టల్ సహాయంతో ట్రేస్ చేసి సంబంధిత బాధితులకు అప్పగించినట్టు ఎస్హెచ్ఓ విజయ్ బాబు శుక్రవారం తెలిపారు. వీటి విలువ సుమారు రెండున్నర లక్షల వరకు ఉంటుందని తెలిపారు. ఇప్పటి వరకు సిఈఐ ఆర్ పోర్టల్ సహాయంతో మొత్తంగా సుమారు 500 మొబైల్స్‌ను రికవరీ చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ వన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే స్టేషన్ బస్టాండ్ మార్కెట్ తదితర రద్దీ ప్రాంతాలలోని మొబైల్ దొంగతనాల నుండి జాగ్రత్త వహించాలని సూచించారు.

# నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యం

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సహస్ర ఫిర్దోస్ బేగం

**నవతెలంగాణ-ఎడపల్లి**

గ్రామీణ ప్రాంత రోగులకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి నాణ్యమైన సేవలు అందించడమే తమ లక్ష్యమని ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి ఫిర్దోస్ బేగం అన్నారు. శుక్రవారం మండలంలోని మంగల్‌పహాడ్ గ్రామంలో నిజామాబాద్, ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వహించారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 72 మందికి ఉచిత రక్తపోటు, మలేరియా, కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను వైద్యాధికారులు పంపిణీ చేశారు. అలాగే ఎవరికైనా తీవ్రమైన అనారోగ్యంతో ఉన్నవారు ఆసుపత్రికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు, ఈ వైద్య శిబిరంలో నిజామాబాద్ సూర్య హెల్త్ ఆరోగ్య సంస్థ కో ఆర్డినేటర్ అమత రాజేందర్, ఫీల్డ్ కోఆర్డినేటర్ వినోద్ కుమార్, అప్తో మెట్రిస్ట్ శ్రీకాంత్, హెల్త్ సూపర్వైజర్ పావని, మీట్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ శైలజ, ఏ.ఎన్.ఎం శిరీష, మంగళ్‌పాడ్ తాజా మాజీ ఉపసర్పంచ్ కుంట శ్రీనివాస్, ఆశావర్కర్లు తాటి విజయ, కుంట అనిత తదితరులు పాల్గొన్నారు.

**మంగళ్‌పాడ్‌లో ఉచిత సేవలందించడం అభినందనీయం..**

నిజామాబాద్ సూర్య ఆరోగ్య స్వచ్ఛంద సంస్థ, ఆస్పత్రి వైద్యులతో పాటు, ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది సంయుక్త ఆధ్వర్యంలో రోగులకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. వర్షాకాలం ప్రారంభమైనందున గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు సూర్య ఆరోగ్య హెల్త్ ఆసుపత్రి వైద్యులు తెలిపారు.


ఆరోగ్యశిబిరంలో పాల్గొన్న వైద్యులు

# హరీష్‌రావు రాజీనామా పత్రం రెడీగా ఉంచుకో

- మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి

**నవతెలంగాణ-రామారెడ్డి**

మాజీ ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు రాజీనామా పత్రాన్ని రెడీ చేసుకోవాలని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆగస్టు 15 లోపు రూ 2లక్షల రుణమాఫీ చేయనున్న నేపథ్యంలో, హరీష్‌రావు విసిరిన సవాలును స్వీకరించి రాజీనామా చేయాలని మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో పెట్రోలు పోసుకొని అగ్గిపెట్టె దొరకక ఆడిన నాటకాలు ఇప్పుడు సాగవని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ ప్రక్రియ ప్రారంభించిందని, దశలవారీగా ఎన్నికల హామీలో ఇచ్చిన వాగ్దానాలను ప్రజలకు చేరే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం కషి చేస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వమని మరోసారి రుజువైందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నిక కన్ను లొట్టపోతే, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు రెండు కళ్ళను తీసేశారని, అయినా బీఆర్ఎస్ నాయకులకు తెలిసి రావటం లేదని, ఇలాగే ప్రవర్తిస్తే రానున్న రోజుల్లో ప్రజలు గ్రామాల నుంచి తరిమికొట్టే రోజులు వస్తాయని పేర్కొన్నారు. ఇకనైనా ప్రతిపక్ష హోదాను పోషిస్తూ, ప్రభుత్వానికి మంచి సూచనలిస్తూ ప్రజా అభివద్ధికి తోడ్పడాలని సూచించారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**నవతెలంగాణ-లింగంపేట్**

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలో మండల కేంద్రంలో ప్రజలు వ్యాధుల బారిన పడకుండా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని అప్రమత్తంగా ఉండాలన్నారు. మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా, చికెన్‌గున్యా లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఆయన వైద్యాధికారి హిమబిందుకు సూచించారు. మండల కేంద్రంలో సీజనల్ వ్యాధుల బారిన ఎంతమంది పడ్డారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి వైద్య పరీక్షలతో పాటు మనోధైర్యాన్ని ఇవ్వాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో శుభ్రంగా ఉంచుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.

## లింగంపేట్‌లో ఇంటింటా జ్వరం సర్వే

**నవతెలంగాణ-లింగంపేట్**

మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో శుక్రవారం ఇంటింటా జ్వరం సర్వే నిర్వహించినట్టు వైద్యాధికారి హిమబిందు తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు 50 మంది ప్రతి ఇంటికి తిరిగి లార్వా, జ్వర సర్వే నిర్వహించారు. కుటుంబ సభ్యుల వివరాలు, సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్‌గున్యా లాంటి వ్యాధులు ఇంట్లో ఎంతమందికి వచ్చాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివరాలను జిల్లా అధికారులకు నివేదిస్తామని ఆమె తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు.

## ప్రైవేటు వద్దు.. అంగన్వాడీ సెంటర్‌లే ముద్దు

**నవతెలంగాణ-మద్నూర్**

ప్రైవేటు చదువులు వద్దు.. అంగన్వాడీ చదువులే ముద్దు అని.. తల్లిదండ్రులు తమ పిల్లలకు అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని మద్నూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ కవిత సూచించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో కొనసాగుతున్న అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొడిచర అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ చిన్నారి తల్లిదండ్రులకు అంగన్వాడి కేంద్రాల చదువులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు లక్ష్మి నరసవ్వ, అంజని బాయి, కొడిచర పాఠశాల ఉపాధ్యాయులు నరేందర్‌రెడ్డి, ఆశావర్కర్ రుక్మిణిబాయి, చిన్నారులు చిన్నారుల తల్లిదండ్రులు ఆయాలు పాల్గొన్నారు.

## జుక్కల్‌లో సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

**నవతెలంగాణ-జుక్కల్**

మండల కేంద్రంలోని బసవేశ్వర్ చౌక్ నుంచి గండూర్ రోడ్డు తెలంగాణ తల్లి విగ్రహం నుంచి జడ్పీహెచ్ఎస్ పాఠశాల వరకు సెంట్రల్ లైటింగ్ పనులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతారావు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్, సీనియర్ నాయకుడు కల్లాలీ రమేష్ రావ్ దేశాయి, మాజీ ఎంపిపి లక్ష్మణ్ పటేల్ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్‌టీవో కార్యాలయంలో కూలిన పీవోపీ పై కప్పు


కూలిన పీవోపీ పై కప్పు

**నవతెలంగాణ-మద్నూర్**

ఇటీవల కురిసినవర్షాలకు మండల కేంద్రంలోని ఎస్‌టీవో కార్యాలయంలో పీవోపీ పైకప్పు కూలి కిందపడింది. దీంతో శుక్రవారం విధులకు అంతరాయం నెలకొంది. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కార్యాలయం పైకప్పు కూలి కంప్యూటర్లపై పడ్డాయి. కరెంటు సరఫరాకు ఆటంకం ఏర్పడింది. ఈ కార్యాలయానికి దాదాపు మూడు సంవత్సరాల క్రితం లక్షలాది రూపాయలు వెచ్చించి మరమ్మతులు చేయించారు. తూతూ మంత్రంగా మరమ్మతులు చేపట్టడంతో గతేడాది కూడా వర్షాకాలంలో పైకప్పు కూలిపోయి కంప్యూటర్లు పాడైపోయాయి. కార్యాలయాన్ని కొన్ని రోజుల పాటు వేరే చోట నిర్వహించుకోవాల్సి వచ్చింది. మరమ్మతుల కోసం కేటాయించిన నిధులతో కొత్త బిల్డింగే పూర్తయ్యేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మరమ్మతుల పేరిట నిధులు విడుదలవుతుండగా.. తూతూ మంత్రంగా పనులు చేపట్టడంతో ఇలా కూలిపోతున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

## నేడు నగరంలో విద్యుత్ అంతరాయం

**నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ**

33/11 కేవీ న్యూ హౌసింగ్ బోర్డ్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా నగరంలోని పలు కాలనీల్లో నేడు (శనివారం) ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 2,50 ఎంవిఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఉన్నవి, ఒక 5.0 ఎం.వి.ఏ. ట్రాన్స్ఫార్మర్ తీసివేసి దాని స్థానంలో 8.0 ఎం.వి.ఏ. పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నట్టుతెలిపారు. దీంతో గంగస్థాన్, కంఠేశ్వర్, న్యూ హౌసింగ్ బోర్డ్, చంద్రశేఖర్ కాలనీ, బైపాస్ రోడ్డు, విద్యుత్ నగర్, హోటల్ లహరి ఇంటర్నేషనల్, గోపనపల్లి రోడ్డు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని అందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## రైతును రాజు చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**నవతెలంగాణ-మద్నూర్**

రైతును రాజు చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని డోంగ్లి మండలంలోని మల్లాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అమత్‌వార్ శ్రీకాంత్ తెలిపారు. రుణమాఫీ సందర్భంగా మండలంలోని మల్లాపూర్ గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి మల్లాపూర్ గ్రామస్తుల ఆధ్వర్యంలో శుక్రవారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు సంతోష్, విట్టల్, వీరేషగొండ, రాజు, హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులకు జలకళ

**నవతెలంగాణ-ఎడపల్లి**

గత మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని చెరువులు, కుంటలు నిండుకున్నాయి. మొన్నటివరకు వర్షాలు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందారు. గత మూడు రోజుల నుంచి రాత్రి సమయంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో చెరువులు కుంటలు నిండిపోయాయి.

## సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

**నవతెలంగాణ-రెంజల్**

రెంజల్ మండల కేంద్రంలోని సౌమ్య గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో మండల ప్రజాప్రతినిధులు, రైతులు సీఎం రేవంత్‌రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్‌రెడ్డి చిత్రపటాలకు శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుల రుణమాఫీ చేసి చరిత్రలోనే ఆదర్శంగా నిలిచారని రైతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్, స్థానిక నాయకులు జావీద్, హాజీఖాన్, వచ్చేవార్ నితిన్, స్థానిక మండల రైతులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ

**నవతెలంగాణ-రెంజల్**

మండలంలోని పలు నిరుపేద కుటుంబాలకు మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాల వారిగా ఈ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బోధన్ ఆర్డీవో రాజేశ్వర్, తహసీల్దార్ శ్రవణ్ కుమార్, రెంజల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొబిన్ ఖాన్, జి.సాయరెడ్డి, నరసయ్య, సురేష్ పాటిల్, కుదూస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాల్లో విద్యుత్ అంతరాయం

**నవతెలంగాణ-నిజాంసాగర్**

విద్యుత్ సబ్‌స్టేషన్ 33/11 కేవీ నెలవారి నిర్వహణ కారణంగా మండలంలోని మల్లూర్, అచ్చంపేట్, నర్సింగ్‌రావుపల్లి, నిజాంసాగర్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున వినియోగాదారులు సహకరించాలని ఆయన అన్నారు.

## నాణ్యమైన చేపపిల్లలు పంపిణీ చేయాలి

**నవతెలంగాణ-రెంజల్**

తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల పంపిణీలో నాణ్యమైన, సరైన సైజు గల చేప పిల్లలను పంపిణీ చేయాలని రెంజల్ మండల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు కోరారు. శుక్రవారం తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం గంగపుత్రుల జీవనోపాధి కోసం 100శాతం సబ్సిడీపై చేప పిల్లలను పంపిణీ చేయగా, కాంట్రాక్టర్లు నాసిరకమైన పాంప్లెట్ చేప పిల్లలను అందజేసి చేతులు దులుపుకుంటున్నారని వారు ఆరోపించారు. వీటివల్ల గంగపుత్రులు తీవ్రంగా నష్టపోతున్నామని, నాణ్యమైన రవాట, బంగారు తీగ, మెరిగా, గ్రాస్‌కార్ లాంటి చేప పిల్లలను పంపిణీ చేసి తమను ఆదుకోవాలని అన్నారు. చేప పిల్లల సైజు 35 ఎంఎం, 85 ఎంఎం సైజు పిల్లలను అందజేయాలని వారు కోరారు. కార్యక్రమంలో మత్స్యకారుల మండల అధ్యక్షులు పాముల శంకర్, కార్యదర్శి మోనాజీ అనిల్, ఉపాధ్యక్షులు మహిపాల్ కోశాధికారి గోపాల్, పిల్లి రాజన్న, గజ సాయిలు, డి.చిన్న లక్ష్మన్న, బి.లక్ష్మణ్, కిషన్, అనిల్, పోశెట్టి, ఎస్.గోపి తదితరులు పాల్గొన్నారు.